వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 26, నవంబర్ 2024 | 16 పేజీలు



## చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి..



16లో.. ప్రత్యేకాధికారి వినయ్ కృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



# లగచర్లకు వెళితే రేవంత్‌రెడ్డిని ఉరికించి కొడతారు

- రేవంత్‌రెడ్డి 25సార్లు ఢిల్లీకి వెళ్లి 25పైసలు కూడా తేలేదు
- రైతు పంట బోనస్ బోగస్సైంది
- రాబోయే రోజుల్లో గిరిజనులే తగిన బుద్ధి చెబుతారు
- ఆరు హామీలు అమలుకు నోచుకోలేదు
- రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్

మహబూబాబాద్,ప్రభాతవార్త: రాష్ట్రంలోని సిఎం సొంత నియోజకవర్గం కొడంగల్‌లోని లగచర్లకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెళితే ఉరికించి ఉరికించి కొడతారని రాష్ట్ర మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ జిల్లాపార్టీ అధ్యక్షురాలు మాలోతు కవిత అధ్యక్షతన ఏర్పాటు చేసిన మహాధర్నాలో రాష్ట్ర నలు మూలల నుండి బిఆర్ఎస్ శ్రేణులు తరలివచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ గత 14సంవత్సరాల క్రితం నాటి తెలంగాణ ఉద్యమంలో మానుకోట పెద్ద మలుపుకు కారణమైందని ఈ రోజు నియంతలా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సి,ఎస్టిల భూములను లాక్కొని విర్రవిగుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి గిరిజనులు తగిన బుద్ధి చెబుతారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నియోజకవర్గంలో లోని లగచర్ల గ్రామంలోని 3వేల ఏకరాల భూములను ఫార్మా విలేజ్ కోసం తీసుకుంటున్నామడంతో లగచర్లలో గత తొమ్మిది నెలల నుండి గిరిజనులు ధర్నా చేస్తు ఈ నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

2లో..

## చెప్పులతోనే వంట గదిలో తనిఖీలా?



- ఆహార పదార్థాల వద్ద అధికారుల నిర్లక్ష్యం..
- గురుకుల పాఠశాలలో అధికారుల తీరు సరైంది కాదు...
- శుభ్రం పేరుతో అశుభ్ర తీరు..
- అధికారుల తీరు విద్యార్థుల్లో ఆందోళన..

హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త : రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల్లో చదివే విద్యార్థులకు పోషక ఆహార పదార్థాల అందించడానికి డబ్బు ఎంతో ఖర్చు చేస్తుంది. విద్యతో పాటు పౌష్టిక ఆహారాన్ని విద్యార్థులకు ఉచితంగా అందుబాటులో కి తీసుక వచ్చారు. గురుకుల హాస్టళ్లను తనిఖీ చేసిన అధికారులు హనుమకొండ జిల్లాలోని పలు గురుకుల హాస్టల్స్ ను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు సోమవారం తనిఖీ చేశారు. హాస్టల్స్ తనిఖీలో భాగంగా విద్యార్థులకు అందిస్తున్న భోజనంతోపాటు ఆహార పదార్థాలు, కూరగాయలు, గుడ్లు, తాగునీరు, వంట చేసే కిచెన్ ప్రదేశాలను జిల్లా అధికారులు పరిశీలించారు. అధికారులు చెప్పులతో వంట గదిలో తిరగడం విద్యార్థుల్లో కొంత ఆందోళన చెందుతున్నారు.



2లో..

## సివిల్ వివాదాలను కోర్టుల్లో పరిష్కరించుకోవాలి..



16లో..

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి: సివిల్ వివాదాలను కోర్టుల్లో పరిష్కరించుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే సూచించారు. అలాగే ప్రజల ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచరాదని, వాటిని వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు.



## డేటా ఎంట్రీ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

జనగామ టౌన్, ప్రభాతవార్త : డేటా ఎంట్రీ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మీడియాకేంద్రం, జీ6, జీ5/ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన బచ్చన్నపేట, నర్మెట, దేవరుప్పుల మండలాల సమగ్ర ఇంటింటి సర్వే డేటా ఆన్‌లైన్ కంప్యూటరీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ...

16లో..

# లగచర్లకు వెళితే రేవంత్‌రెడ్డిని ఉరికించి కొడతారు

మొదటిపేజీ తరువాయి

మా ఓట్లతో గెలిసి మా భూములనే లాక్కుంటావని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. గత పది నెలల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఢిల్లీకి 25సార్లు వెళ్లి 25పైసలు కూడా రాష్ట్రానికి తీసుకరాలేదని ఎద్దేవా చేశారు. ఇటీవల జరిగిన లగచర్ల ఘటనలో అధికారులు వెళితే గిరిజనులు కేవలం నిరసన ప్రదర్శన చేశారని అదే ముఖ్యమంత్రి వెళితే ఉరికించి కొట్టేవారని ఇది వాస్తవమన్నారు. దేశ ప్రధానమంత్రి మోడికి వ్యతిరేకంగా నల్ల చట్టాలను రద్దు చేయాలని ఢిల్లీలో సంవత్సరం పాటు ధర్నా చేస్తే నల్ల చట్టాలను వెనుకకు తీసుకోక తప్పలేదని గుర్తుచేశారు. దేశంలో రైతుల శక్తి ఎంతో గొప్పదని అలాంటి రైతులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెట్టుకున్నారని వారే తగిన బుద్ధి చెబుతారన్నారు. లగచర్ల ఘటనలో గిరిజనుల అరెస్ట్‌కు నిరసనగా గిరిజనులు వెళితే అడ్డుకుంటున్నారన్నారు. ఒక్క మానుకోటలోనే కాకుండా రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో గిరిజన రైతుల కోసం ధర్నాలు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో కదలిస్తామని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి సొంత అల్లుని కోసం ఫార్మా విలేజ్ ఏర్పాటు చేస్తున్నారని, అదాని కోసం, కుటుంబ సభ్యుల కోసం ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు ఆరు గ్యారెంటిలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చాక ఒక్క హామిని పూర్తిగా అమలు చేయలేదన్నారు. గత బిఆర్ఎస్ హయాంలో రైతుబంధు, రైతుభీమా, 24గంటల కరెంట్ ఇచ్చామని గుర్తుచేశారు. కాంగ్రెస్ హాయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతు బంధు ఇచ్చాడా, రైతుభీమా ఇచ్చాడా అని ప్రశ్నించాడు. మహాలక్ష్మి పథకం, ఆసరా పెన్షన్‌లు ఇవ్వకుండా మహిళలను, వృద్దులను, వికలాంగులను మోసంచేశారన్నారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం కోసం వెళ్లిన ముఖ్యమంత్రికి ఆ రాష్ట్ర మహిళలు తగిన బుద్ది చెప్పారన్నారు. నేను మానుకోటకు వస్తున్న క్రమంలో నేను వస్తే రాళ్లతో కొడుతారని అంటున్నారని బహిరంగంగానే వారు ప్రకటనలు చేస్తూంటే రాష్ట్ర డిజిపి వారిపై ఎందుకు కేసులు పెట్టడం లేదని, బిఆర్ఎస్ నాయకులపైనే కేసులు పెడుతారా అని ప్రశ్నించారు. కేసిఆర్ తయారు చేసిన దళం బిఆర్ఎస్ అని మానుకోట రాళ్ల మహాత్యం తెలంగాణను అడ్డుకున్న ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. ఈ రోజు ధర్నాకు అనుమతి ఇవ్వకపోతే కోర్టు నుండి అనుమతి తీసుకున్నామని ఈ మహాధర్నాకు 25వేల మందికి పైగా వచ్చారంటే కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎంత తిరుగుబాటు ఉందో అర్థమవుతుందన్నారు. లగచర్లలో 30మంది గిరిజనులను జైల్లో పెడితే అక్కడి మహిళలు ఢిల్లీ వెళ్లి మానవ హక్కుల కమిషన్‌కు బాద చెప్పగా వారికి సైతం కన్నీళ్లు వచ్చాయని ఇక్కడి నాయకులకు మాత్రం కనీసం బాధ కూడా లేదన్నారు. ఇలాంటి ఘటనలో రాష్ట్రంలో ఎక్కడ జరిగినా తాము పోరాడుతామన్నారు. తెలంగాణలో ఏ గిరిజన ఆడబిడ్డకు అన్యాయం జరిగినా రాష్ట్రమంతా కదలిరావాలన్నారు. గిరిజనుల కోసం 6శాతం ఉన్న రిజర్వేషన్‌ను పదిశాతం చేశామని, పోడుభూములకు పట్టాలు ఇచ్చామని, తండాలను గ్రామపంచాయతీలు చేశామని గుర్తుచేశారు. ఇన్ని చేసిన కేసీఆర్ మాటలు వినకుండా రేవంత్‌రెడ్డి మాయమాటలు నమ్మి కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టి మోసపోయామన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌ను తరమిటికోట్టే బాధ్యత ప్రజలే తీసుకోవాలన్నారు. ఇది మొదటి అడుగు మాత్రమేనని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి తండా, గ్రామాల నుండి రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా రైతులను కూడగట్టి పోరాటం చేస్తామన్నారు. మానుకోట ప్రజలకు రుణపడి ఉంటామని బిఆర్ఎస్ అంటే భారత రాష్ట్ర సమితి మాత్రమే కాదు బంజార రాష్ట్ర సమితి అనే విధంగా గిరిజనుల కోసం కదులుతామన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచందర్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, సత్యవతిరాథోడ్, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు శంకర్‌నాయక్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, పెద్దిసుదర్శన్‌రెడ్డి, హరిప్రియ, మధుసూదనా చారి, యాదగిరిరెడ్డి, తాటి కోండ రాజయ్య, రెడ్యానాయక్, సండ్ర వెంకటవీరయ్య, ఆర్ఎస్ ప్రవీణ్, తాత మధు, రాకేష్‌రెడ్డి, జిల్లాపరిషత్ చైర్మన్ ఆంగోతు బిందు, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, నాయకులు గుడిపూడి నవీన్‌రావు, మహేందర్‌రెడ్డి, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, బీరవెల్లి భరత్‌కుమార్, రవికుమార్, యాళ్ల మురళిధర్‌రెడ్డి, మంగళపల్లి కన్న, జెర్రిపోతుల వెంకన్న, పాషా, ఆయా మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# చెప్పులతోనే వంట గదిలో తనిఖీలా?



మొదటిపేజీ తరువాయి

విద్యార్థులను సన్మార్గం లో నడిపించే అదికారులు ఇలాంటి తప్పులు చేయడం సరైంది కాదు. వంట శాల పూజ గది తో సమానం. అలాంటి గదిలో తనిఖీల పేరుతో ఏవిదంగా ప్రవర్తించడం వల్ల గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు బాధ పడ్డారు. ఇప్పటికైనా వంట గదిలో, స్టోర్ రూం లో తనిఖీలు నిర్వసిస్తే చెప్పులు బయట వదిలి కాళ్ళు చేతులు కడుక్కొని తనిఖీలు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.. ధర్మసాగర్ సంబంధించిన తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల, కేజీబీవీ పాఠశాలను డి ఆర్ డి ఓ మేన శ్రీను తనిఖీ చేశారు. గురుకుల పాఠశాలకు సంబంధించి ఆహార పదార్థాల నిల్వను తనిఖీ చేశారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్ ను అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాసరావు తనిఖీ చేశారు. ఆత్మకూరులోని కేజీబీవీ పాఠశాలతో పాటు పెద్దాపూర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలను గృహ నిర్మాణ డి ఈ రాజేందర్ తనిఖీ చేశారు. పరకాల లోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల కళాశాలను జిల్లా వెటర్నరీ అధికారి డాక్టర్ వెంకటనారాయణ తనిఖీ చేశారు.

## ఆసుపత్రికి అంబులెన్స్ అందించడం ప్రశంసనీయం

ఖమ్మం, నవంబర్ 25, ప్రభాతవార్త

సామాజిక బాధ్యతతో ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి యూనియన్ బ్యాంక్ ప్రతినిధులు అంబులెన్స్ అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం యూనియన్ బ్యాంక్ సోషల్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి ఏర్పాటు చేసిన అంబులెన్స్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, యూనియన్ బ్యాంక్ వారు చాలా మంచి కార్యక్రమం చేపట్టారని కలెక్టర్ అభినందించారు. బ్యాంకుల పట్ల ప్రజలకు ఉన్న వివిధ రకాల భయాలను తొలగించే దిశగా ప్రజల సంక్షేమం కోసం తాము ఉన్నామని చెబుతూ పబ్లిక్ బ్యాంకులు సామాజిక బాధ్యతతో నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. బ్యాంకర్ల సహకారంతోనే ప్రభుత్వం రూపొందించే వివిధ పాలసీలు, కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి అద్భుతంగా పని చేస్తుందని, వివిధ రకాల వైద్య సేవలు రోగులకు మరింత మెరుగ్గా అందించేందుకు నర్సులు, వైద్యులు బాగా శ్రమ పడుతున్నారని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి అధికంగా రోగులు వచ్చినప్పటికీ వెనకకు పంపకుండా మంచి సేవలు అందిస్తున్న సిబ్బందికి ప్రత్యేకంగా కలెక్టర్ అభినందించారు. జిల్లా లోని మారుమూల ప్రాంతాలు, గిరిజన ప్రాంతాలకు మెరుగైన సేవలు అందించేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో (దిళీళి) భాగంగా ప్రభుత్వ వైద్య ఆసుపత్రికి ఒక అంబులెన్స్ ను విరాళంగా అందించడం ద్వారా సామాజిక భాద్యతను నిరూపించారని కలెక్టర్ అన్నారు.ప్రజల అత్యవసర వైద్య సేవల కొరకు అంబులెన్సు కోరగా, యూనియన్ బ్యాంక్ వారు త్వరితగతిన స్పందించి అంబులెన్సును అందుబాటులోకి తేవడం చాలా సంతోషకరం అని తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ వారు చెప్పట్టిన వివిధ సమాజ సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ ప్రజాసేవలో బ్యాంక్ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందని ప్రత్యేకంగా అభినందించారు. యూనియన్ బ్యాంక్ ఖమ్మం రీజినల్ హెడ్, డిప్యూటీ జనరల్ మేనేజర్ హన్మంత రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలను అందించడంలో అంబులెన్సు కీలక పాత్ర పోషిస్తుంది అని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అంబులెన్సుని స్వయంగా నడిపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ రాజేశ్వర్ రావు, ప్రభుత్వ హాస్పిటల్ సూపెరింటెండెంట్ కిరణ్ కుమార్, బ్యాంక్ ఏజీఎమ్ సర్వేశ్, ఏజీఎమ్ సుధాకర్ రావు, డాక్టర్లు, నర్సులు, ఇతర వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలి

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు**

**4వ డివిజన్‌లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



ఖమ్మం, నవంబర్ 25, ప్రభాత వార్త : ప్రజా అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం మంత్రి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ప్రజా ప్రతినిధులతో కలిసి ఖానాపురం హవేలీ నాల్గవ డివిజన్ లో 15వ ఆర్థిక సంఘం నిధులు కోటి 43 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జి+1 భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం నుంచి నిధులు వచ్చిన ప్రతిసారి అన్ని ప్రాంతాల ప్రజల అవసరాల మేరకు పనులు చేస్తున్నామని, ఎటువంటి రాజకీయ వివక్ష లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఖమ్మం నగరంలో మనం అనుకున్న అభివృద్ధి పనులు మొత్తం ఒకే రోజు చేయలేమని, ఒక పని తర్వాత మరోకటి అభివృద్ధి నిధులు సర్దుబాటు చేసుకుంటూ అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఖమ్మం నగర ప్రధాన సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి నుంచి నిధులు తీసుకుని వచ్చి పరిష్కరిస్తానని అన్నారు. మొక్కల పెంపకం వాటి సంరక్షణ, కలెక్టరేట్ వరకు మొక్కలు పెంచి గ్రీనరీగా ఉంచాలని మంత్రి స్పష్టం చేశారు. మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ,.. నాలుగో డివిజన్ లో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెట్టడం చాలా ఉపయోగకరంగా ఉంటుందని, చాలా మంది గ్రానైట్ ఫ్యాక్టరీలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ నివాసం ఉంటున్నారని, వారికి ఈ హెల్త్ సెంటర్ ఉపయోగపడుతుందని అన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాల సమయంలో మంత్రి తుమ్మల ఆధ్వర్యంలో ఖమ్మం నగరం అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు మంత్రి శంకుస్థాపన చేశారని, ఈ పనులను సంబంధిత కాంట్రాక్టర్ నాణ్యతతో సకాలంలో చేపట్టేలా నిరంతరం పర్యవేక్షిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో 4వ డివిజన్ కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి అలియాస్ అయ్యప్ప రెడ్డి, కార్పొరేటర్ కమర్తపు మురళీ, ప్రజా ప్రతినిధులు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. బి. కళావతి బాయి, మునిసిపల్ ఇఇ లు కృష్ణాలాల్, రంజిత్, డిఇ ధరణి కుమార్, ఏఇ యాకూబ్ వలీ, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## కేటీఆర్ మహాధర్నాకు బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు

నర్సంపేట, నవంబర్ 25, ప్రభాతవార్త



మహబూబాబాద్‌లో గిరిజన రైతుల పక్షాన నిలబడుతున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆధ్వర్యంలో సోమవారం మహాధర్నాకు నర్సంపేట నండి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కొరకై ఉద్యమం చేసిన ఉద్యమకారులందరూ కలిసి నాయకత్వం పిలుపుమేరకు అమరవీరులకు నివాళులర్పించి కేటీఆర్ చేపడుతున్న మహాధర్నాను విజయవంతం చేయడం కోసం మహబూబాబాద్ బయలుదేరారు. ఈ కార్యక్రమంలో దార్ల రమాదేవి, మచ్చిక నరసయ్య గౌడ్, బైరి తిరుపతి రెడ్డి, పులిగిల్ల యాదగిరి, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల సమితి పట్టణ అధ్యక్షుడు అప్పల సుదర్శన్, ప్రధాన కార్యదర్శి మంచోజు కళ్యాణ రాముడు, ఉపాధ్యక్షులు మునిగాల సాయి కృష్ణారెడ్డి, దండిగ రమేష్, దొంగల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్ట్ నేషనల్ స్థాయిలో సెలెక్ట్ అయిన నర్సంపేట ముద్దుబిడ్డ

నర్సంపేట, నవంబర్ 25, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలో సోమవారం గాంధీనగర్ రామాలయం వీధి నివాసితులు మాటేటి రజిత సాంబయ్యల కుమారుడు వంశీకృష్ణ నవంబర్ 24రోజున రాష్ట్రస్థాయిలో హైదరాబాద్ స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ద్వారా ఏర్పాటు చేయబడిన వెయిట్ లిఫ్ట్ క్రీడా యందు మూడవ స్థానంలో గెలుపొందిన నేషనల్ స్థాయికి అర్హులైనందువల్ల రామప్ప జూనియర్ డిఫెన్స్ కాలేజ్ హన్మకొండ ములుగు రోడున కరస్పాండెంట్ తిరుపతి కళాశాల పిడి కమల్ రాష్ట్రస్థాయి వెయిట్‌లిఫ్ట్ యందు వంద కేజీల బరువు డంబుల్స్‌ను ఇచ్చిన సమయం పాటు వెయిట్ లిఫ్ట్ చేసి విజయం సాధించినందుకు అభినందించారు.

## ఫోటో వీడియో గ్రాఫర్స్ కమిటీ అధ్యక్షుడిగా కార్తిక్‌గౌడ్

చెన్నారావుపేట, నవంబర్ 25, ప్రభాతవార్త






చెన్నారావుపేట మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ నూతన మండల కమిటీని జిల్లా కార్యవర్గ సభ్యులు పర్యవేక్షణలో మండల సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా జిల్లా కార్యవర్గ సభ్యులుగా పనిచేస్తున్న మండల కార్తిక్‌గౌడ్ ఎన్నికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శి ఇరుకుల రవి, కోశాధికారిగా తడక రాజుగౌడ్, ఉపాధ్యక్షులుగా అలువాల శ్రీనివాస్, ముఖ్య సలహాదారులుగా రామగిరి లక్ష్మీ, గౌరవ అధ్యక్షులు పుట్ట రాజు, కార్యవర్గ సభ్యులుగా అంబాల బిక్షపతి, కొక్కు రాంనర్సయ్య ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ సంఘంలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి సభ్యుడు సంఘానికి సహకరిస్తూ సుమారు ఆరు లక్షల పైగా సభ్యుల నిధులతో అభివృద్ధి పదములో ఉందన్నారు. అందరి సహకారంతో సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు దొంతి సంతోష్, మండల సభ్యులు నరసింహ రాములు, దొంతి సతీష్, అమ్మరాజు, ఎగ్గడి రాజు, బాషబోయిన మహేష్, మూడు ప్రేమ్‌నాయక్, భూక్య జీవన్ పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే ప్రజాపాలన

నల్లబెల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త



నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన బత్తిని రేణుకకి సీఎంఆర్ఎఫ్ చెక్కును నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం అందించారు. నల్లబెల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తిని మహేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోల లింగయ్య, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాసంపల్లి అఖిల్, సురేష్, యూత్ సభ్యులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## సమాచార చట్టం బోర్డులు ఏర్పాటు చేయాలి

చెన్నారావుపేట, నవంబర్ 25, ప్రభాతవార్త

అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 బోర్డులను ఏర్పాటు చేయాలని సమాచార హక్కు రక్షణ చట్టం 2005 వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లెపు ప్రణీత్ అన్నారు. ఈ మేరకు సోమవారం చెన్నారావుపేట తహసీల్దార్ మండల పరిషత్ కార్యాలయాల్లో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగబద్ధమైనటువంటి సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్5(1)(2) ప్రకారం మండలంలోని గ్రామ స్థాయిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయల ముందు సెక్షన్4(4) ప్రకారం స్థానిక అధికార బాషలో సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార బోర్డుల యందు గల అసంపూర్తిగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు గణేష్ పాల్గొన్నారు.

## మహాధర్నాకు బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు

నెక్కొండ, నవంబర్ 25, ప్రభాతవార్త



మానుకోటలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాకు నెక్కొండ నుండి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు సోమవారం బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కపట హామీలతో మభ్యపెట్టిందన్నారు. రైతు రుణమాఫీ రైతులకు పూర్తి స్థాయిలో అందలేదన్నారు. రైతుబంధు ఇస్తామని చెప్పి అన్నదాతల మోసం చేయిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వందన్నారు. ప్రజాపాలన, ఆరు గ్యారంటీలు అని చెప్పి ఏ ఒక్క హామీని పూర్తి స్థాయిలో నెరవేర్చిన దాఖలాలు లేవన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌కు సరైన గుణపాఠం తప్పదన్నారు. హక్కుల సాధనే ధ్యేయంగా ప్రతి ఒక్కరు ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొమ్ము రమేష్‌యాదవ్, మాజీ సొసైటి చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, సంగాని సూరయ్య, మాజీ ఎంపిపి రమేష్, మాజీ వైస్ ఎంపిపి దొనికెల సారంగపాణి, కొనిజేటి బిక్షపతి, తోట సాంబయ్య, రవి, వాగ్యా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేలా చేయాలి

దుగ్గొండి, నవంబర్ 25, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేలా చేయాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు చేశారు. ముందుగా బీపీ, షుగర్, రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి డబ్బులు ఖర్చుపెట్టుకోకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో సిబ్బంది గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించే విధంగా చేయాలన్నారు. ప్రభుత్వ దావఖానలో ప్రసవాలు అయితే రవాణా సౌకర్యం మందులు, పౌష్టికాహారం, వైద్యం ఉచితంగా ఉంటుందన్నారు. గర్భిణీ స్త్రీలు, పౌష్టికాహారం తీసుకుంటే జన్మించే పసిపాపలు ఆరోగ్యంగా జన్మిస్తారన్నారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, స్టాఫ్ నర్సు సబిత, సూపర్‌వైజర్ సంధ్యారాణి, ఆశాలు పాల్గొన్నారు.

## రైతులు మధ్యదళారుల వద్ద మోసపోవద్దు

దుగ్గొండి, నవంబర్ 25, ప్రభాతవార్త



రైతులు దూర ప్రాంతాలకు వెళ్లి సరుకులను విక్రయిస్తే రవాణా ఖర్చులు అధికం అవుతాయని నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ముద్దునూరు, మైసంపల్లి, దేశాయిపల్లి, లక్ష్మీపురం, బొబ్బారోనిపల్లి గ్రామాల్లో సోమవారం ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుకాలం పండించిన పంటను మధ్య దళారుల వద్దకు తీసుకెళ్లి విక్రయిస్తే తూకంలో మోసాలు జరుగుతాయన్నారు. నాణ్యమైన సరుకుకు మద్దతు ధర ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంత రైతులు దగ్గరలో ఉన్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏ గ్రేడ్‌కు రూపాయలు 2320, బోనస్ 500, సన్నరకానికి బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కామన్ గ్రేడ్‌కు 2300, అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంతి మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లలిత, ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు, ఏపీఎం గుజ్జుల రాజ్‌కుమార్, సీసీలు బాబు, సంధ్యారాణి, పద్మ, ఏఈవో హనుమంతు, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, హింగోలి రాజేశ్వర్‌రావు, బొటికె సంజీవ, ద్యాగం శివాజీ, వేముల ఇంద్రదేవ్, రైతులు పాల్గొన్నారు.

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై పోరాడాలి

మరిపెడ,నవంబర్25,ప్రభాతవార్త:




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గుండగాని మధుసూదన్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్‌ల వల్ల ఉద్యోగ, సామాజిక భద్రత కార్మికులకు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం మానుకోవాలన్నారు. భూసేకరణ చట్టం-2013ను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధిహామీ కింద 200రోజుల పనిదినాలు కల్పించాలని రోజుకు రూ.600వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ అదర్స్ కన్స్ట్రక్షన్(సిఐటియు)జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జిన్న లచ్చయ్య, రమేష్, రాజన్న, ఎల్లయ్య, వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మయ్య, దొంతు మమత, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## అధ్యాత్మికతతోనే ప్రశాంతమైన జీవితం

మరిపెడ,నవంబర్25,ప్రభాతవార్త:

ఆధ్యాత్మికతతోనే భక్తులకు ప్రశాంతమైన జీవితం లభిస్తుందని ఆర్ఎస్ ప్లాజా డిస్ట్రిబ్యూటర్ రేసు సునిత, సత్తిరెడ్డి దంపతులు అన్నారు. సోమవారం మున్సిపాలిటి పరిధిలోని భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి సహిత శ్రీహరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శివభక్తులకు, అయ్యప్పభక్తులకు మహాభిక్ష కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి వారు మాట్లాడుతూ స్వాములు శివ అనుగ్రహం పొందాలని, అయ్యప్ప భక్తులకు కరుణ కటాక్షం లభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేసు నాగమ్మ, వెంకటరెడ్డి, రేసు సాయి అన్విక్‌రెడ్డి, యువనిత్‌రెడ్డి, ఆలయ గౌరవ అధ్యక్షులు గోలి శ్రీనివాస్, చైర్మన్ సురేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఉపేందర్, వెంకన్న, మహేష్, వీరన్న, శ్రీనివాస్, శ్రీపాల్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

కాటారం వార్త

## ఫార్మసీ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

### - డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ సమ్మయ్య

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 25 ప్రభాతవార్త :*




కేయూ ఫార్మసిటికల్ సైన్స్ డీన్ ఆచార్య గాదే సమ్మయ్య శ్రీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కొత్తగూడెం భద్రాద్రి డిస్ట్రిక్ట్ 2024-25 విద్యాసంవత్సరంలో బి-ఫార్మసీ, ఫార్మా, డి కోర్సుల ఓరియంటేషన్ ప్రోగ్రాంకు ముఖ్య అతిథిగా పాల్గొని ఫార్మసీ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉందని తెలిపారు. బిఫార్మసీ, ఫార్మ్ డి కోర్సు పూర్తిచేసిన తరువాత వివిధ అవకాశాలు కెరీర్ ఎంపికల గురించి తెలిపారు. డ్రగ్స్ అండ్ కాస్మోటిక్ యాక్టు పరిరక్షణలో అందరు పనిచేయాలని కోరారు. అనంతరం ప్రిన్సిపల్ డా. చిరంజీవి రచించినటువంటి మైక్రో బయాలజీ పాతో పీజియాలజీ అనే పుస్తకంను డీన్ ఆచార్య సమ్మయ్య డాక్టర్ బొంత విజయ్‌కుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాలేజీ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## యూనివర్శిటీ మహిళా కళాశాలలో ఫైర్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 25 ప్రభాతవార్త :*




యూనివర్శిటీ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఫైర్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. మధుశ్రీ తెలిపారు. హన్మకొండ అగ్నిమాపక అధికారి చంద్రశేఖర్ అతని బృందం అగ్నిమాపక భద్రతపై ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించారు. గ్యాస్‌సిలెండర్లను సురక్షితంగా నిర్వహించడంతోపాటు అగ్నిప్రమాదాలను నివారించడానికి, నియంత్రించడానికి పలుముందస్తు జాగ్రత్తలను భద్రత చర్యలు వివరించాఉ. అనంతరం అత్యవసర సమయాల్లో చేయాల్సిన ఫోన్ నెంబర్లను విద్యార్థులకు అందచేశారు. ప్రిన్సిపల్ డా. జి. మధుశ్రీ ఫైర్ సేఫ్టీ అధికారుల చొరవను ప్రశంసించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. కె. కవిత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు డా. లలితకుమారి, డాక్టర్ ఎ. రవీందర్, డా. విజయ, అన్నపూర్ణ, డా. జ్యోత్స్న, డా. రాజేందర్, డా. సోమలింగంతోపాటు ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రీ షెడ్యూల్ చేసిన డిగ్రీ సెమిస్టర్‌పరీక్షలు

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 25 ప్రభాతవార్త :*

ఈనెల 26, 27, 28తేదీల్లో జరగాల్సిన కేయూ డిగ్రీ సెమిస్టర్‌పరీక్షలను రీ షెడ్యూల్ చేసినట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్. నరసింహచారి ఒక ప్రకటనలో తెలిపారు. మిగతా వివరాలు కేయూ వెబ్‌సైట్‌లో చూడగలరని, అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు డా. ఎం. తిరుమలదేవి, డా. పి. వెంకటయ్య ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎన్‌సీసీ ఆధ్వర్యంలో రాజ్యాంగ అవగాహన ర్యాలీ

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 25 ప్రభాతవార్త :*

నేడు భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును పురస్కరించుకొని యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ పదవ తెలంగాణ బెటాలియన్ ఎన్‌సీసీ ఆధ్వర్యంలో రాజ్యాంగ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కాలేజీ నుంచి కలెక్టరేట్ వరకు కలెక్టరేట్‌నుంచి కళాశాల వరకు 50మంది ఎన్‌సీసీ క్యాండిడేట్స్ నిర్వహించారు. ఈర్యాలీని ప్రారంభిస్తు కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ డా. పుల్లారమేష్ రాజ్యంగం ప్రపంచ దేశాల రాజ్యాంగాలతో పోలిస్తే చాలా పెద్ద రాజ్యాంగంగా ఉందని, విద్యార్థులకు తెలియచేస్తూ రాజ్యాంగం గొప్పతనాన్ని అవగామన కలిగించే ఉద్దేశంతో నిర్వహించే ఈ ర్యాలీని ప్రారంభించి ఎన్‌సీసీ అధికారులను, క్యాడేట్లను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ డా. స్వామి, కళాశాల ఫ్లయింగ్ ఆఫీసర్ డా. బిప్రసాద్, కేట్ టేకర్ నహీదా పరీవన్, డా. గిరిప్రసాద్, డా. రాజు, అధ్యాపకులు పాల్గొని ఎన్‌సీసీ క్యాడెట్లను అభినందించారు.

## కేయూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు అభినందనలు

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 25 ప్రభాతవార్త :*

ఈనెల 12వ తేదీనుంచి ఈనెల 21వ తేదీల మధ్య మహారాష్ట్ర రాష్ట్రం, జల్గాంలోని కేబీసీ నార్త్ మహారాష్ట్ర యూనివర్శిటీలో ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ క్యాంపును విజయవంతంగా పూర్తిచేసిన కేయూ జాతీయ సేవాపథకం వలంటీర్లను వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య పి. మల్లారెడ్డి అభినందించారు. వీరిలో కొన్నేటి నాగరాజు, టి. రామచరణ్, జి. వెంకన్న, బానోతు దివ్య, టి. అంజలిదేవి ఉన్నట్లు విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం సమన్వయ అధికారి ఆచార్య ఈసం నారాయణ తెలిపారు.

## కరాటే అసోసియేషన్ అధ్యక్షుడిగా గూడ నరేందర్‌వర్మ

*పర్వతగిరి, నవంబర్ 25, ప్రభాతవార్త*



వరంగల్ స్పోర్ట్స్ కరాటే దూ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా ఎలక్షన్‌లో భాగంగా పర్వతగిరి మండల కరాటే అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏనుగల్ గ్రామానికి చెందిన గూడ నరేందర్‌వర్మ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా వరంగల్ జిల్లా ఈసీ నెంబర్‌గా ఏనుగల్ గ్రామానికి చెందిన కోల పార్థసారథి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బండి ప్రవీణ్‌కుమార్‌కి, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిజేశారు.

## ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపిడివో

*పర్వతగిరి, నవంబర్ 25, ప్రభాతవార్త*

మండలంలోని దూపతండ ప్రాథమిక పాఠశాలను ఎంపిడివో మాలోతు శంకర్‌నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన వంటలను పరిశీలించి రుచి చూసి ఇందులో భాగంగా వంట చేయు గ్రూపు వారికి శుభ్రంగా వేడిగా నాణ్యతతో కూడిన ఆహారాన్ని వడ్డించాలని తెలియజేశారు. పాఠశాల పరిసరాలు అంగన్‌వాడి కేంద్రము, శుభ్రతను పాటించాలని తెలియజేశారు. ఇందులో పాఠశాల హెచ్‌ఎం పార్థ కుమారస్వామి, ఉపాధ్యాయులు పరుశురాములు, అంగన్వాడి సిబ్బంది, కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## బందెలదొడ్డి స్థలంపై డీఎల్‌పీవోకు ఫిర్యాదు

*పర్వతగిరి, నవంబర్ 25, ప్రభాతవార్త*



పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామంలో పూర్వం నుండి బందెలదొడ్డి ఉండేదని గ్రామ ప్రజలు సోమవారం వడ్లకొండ గ్రామానికి వచ్చిన డీఎల్‌పివోకు వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన బందెలదొడ్డి స్థలం, అశుర్జానా ప్రాపర్టీ స్థల వివారం గురించి విచారణ నిమిత్తం డివిజన్ పంచాయతీ అధికారి, వరడ్లకొండ గ్రామాన్ని సందర్శించి, అట్టి వివాద స్థలం వద్దకు వెళ్లి గ్రామ ప్రజల నుండి సమాచారాన్ని తీసుకున్నారు. ఈ విచారణ సమయంలో ఎంపివో పాక శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి బి. సునీల్ పాల్గొనగా ఫిర్యాదు చేసిన వారిలో గ్రామ ప్రజలు వల్లందాస్ కుమార్, పట్టాపురం రాజు, అలుగునూరి రాజు, బండి రాజు, పల్లె ఎల్లయ్య, కోయల కుమారస్వామి, ఈడపాక కొమురయ్య, పంతంగి బుచ్చమ్మ, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేస్తున్నారంటూ ఆందోళన

*నడికూడ, ప్రభాతవార్త:*



నడికూడ మండలం కేంద్రంలో కొంత మంది రైతులు మీడియా సమావేశం ఏర్పాటు చేసి వరి దాన్యం కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరిట రైతులను మోసం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కొంత మంది రైతులు మీడియా ముందు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో తాలు, తేమ పేరుతో రైతులను మోసం చేస్తున్నారని బస్తాకు రెండు నుండి మూడు కిలోల తరుగు తీస్తున్నారని అడిగితే పై అధికారులకు కొంత ఫార్మాలిటీస్ ఉంటాయని చెబుతున్నట్టు ఆరోపించారు. అదేవిదంగా హమీలీకి 50 రూపాయలు తీసుకున్నాక కూడా రైతులే బస్తాలు నింపుకుంటున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో దాన్యం ఆరబోయడానికి స్థలం లేకపోవడంతో దాన్యం రోడ్లపై ఆరబోయడం జరుగుతుంది మళ్లీ కేంద్రాలకు తరలించాలంటే రవాణా చార్జీలు రైతులకు అదనంగా బారం పడుతుందని అన్నారు. రైతుల కల్లాల వద్ద నుండే కొనుగోల్లు జరిపేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అదేవిదంగా బస్తాకు 2 నుండి 3 కిలోల తరుగు తీస్తున్నారని జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ జరిపాలని వారు కోరారు.

## కొనుగోలు కేంద్రాల్లో సదుసాయాలు కరువు

### రైతుల ఆరోపణలు

*నడికూడ, ప్రభాతవార్త:*

ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రాల్లో సదుపాయాలు లేవని రైతులు ఆరోపిస్తున్నారు. కేంద్రాల్లో దాన్యం ఆరబెట్టుకోవడానికి సరిపడా స్థలం లేకపోవడం రోడ్డుపైనే ఆరబెట్టుకోవడం జరుగుతుందని రైతులు తెలుపుతున్నారు. కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన దాన్యం మాత్రమే కేంద్రం నిర్వాహకులు కొనుగోలు చేయడంతో రైతులు ఇబ్బందులు తప్పడం లేదు. అంతే కాకుండా నిబందన ప్రకారం ఒక బస్తా 40 కిలోల 600 గ్రామాల తూకం వేయాల్సి ఉండగా 42 కిలోలు తూకం వేస్తునట్టు రైతులు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలోని రైతు భగవాన్‌రెడ్డి తన దాన్యం కొనుగోలు కేంద్రం వద్ద స్థలం లేకపోవడంతో రోడ్డుపై ఆరబోసి బస్తాలు నింపిన తర్వాత లారీ వచ్చినప్పటికీ కొనుగోలు కేంద్రంకు తీసుకువచ్చిన దాన్యం మాత్రమే కొనుగోలు చేయడం జరుగుతుందని వచ్చిన లారీని ఐకేపి నిర్వాహకులు వాపస్ తీసుకెళ్లడంతో ఆ రైతు సొసైటీ ఆద్వర్యంలో తన సొంత ఖర్చులతో మిల్లుకు పంపినట్టుగా తెలిపారు. రైతులను ఇబ్బందులు పెడుతున్న ఐకేపి నిర్వాహకులపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఆ రైతు మీడియా ముఖంగా తెలిపారు.

**ఏ.పి.ఎమ్ రమాదేవి వివరణ :** రైతు భగవాన్‌రెడ్డి చేసిన ఆరోపణపై రైతు మహిళా సంఘం ఏ.పి.ఎమ్ రమాదేవిని వివరణ కోరగా కొనుగోలు కేంద్రంకు తీసుకువచ్చిన దాన్యం మాత్రమే కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.

## మత్తుకు బానిసైతే నేర ప్రవృత్తి పెరుగుతుంది

*శాయంపేట నవంబర్ 25, ప్రభాతవార్త*

:విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసైతే నేర ప్రవృత్తి పెరుగుతుందని పరకాల ఏసిపి కిషోర్ కుమార్ అన్నారు.శాయంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గంజాయి, మాదక ద్రవ్యాల దుష్పరిణామలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాయంపేట మండల ఉన్నత అధికారులతో పాటు పరకాల ఏసిపి కిషోర్ కుమార్ హాజరయ్యారు.డ్రగ్స్ నిర్మూలనపై పరకాల ఏసిపి మాట్లాడుతూ యువత జీవితంలో ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని ఆ దిశగా వెల్లాలని పేర్కొన్నారు. విద్యార్థి దశలో మత్తు పదార్థాలకు బానిస కావడం వల్ల ఆరోగ్యం దెబ్బతిని నేర ప్రవృత్తి పెరుగుతుందని తెలిపారు. యువత చదుతున్న రోజుల్లో చదువును నిర్లక్ష్యం చేస్తే అనేక ఇబ్బందులు పడుతున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సిహెచ్



ప్రమోద్ కుమార్, తహసిల్దార్ కల్వల సత్యనారాయణ, ఎంపీడీవో ఫణిచంద్ర, ఎక్సైజ్ ఎస్సై సులోచన, మెడికల్ ఆఫీసర్ సాయికృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ కందగట్ల కోటేష్, గాజుల సునీల్ కుమార్,అధ్యాపక బృందం ,విద్యార్థిని, విద్యార్థులు, మండలంలోని పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.




## ప్రజారోగ్యం కుటుంబ సంక్షేమంపై కరదీపికను ఆవిష్కరించిన కలెక్టర్ ప్రావీణ్య

*ప్రభాతవార్త సుబేదారి*

:ప్రజారోగ్యం కుటుంబ సంక్షేమంపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులకు ఆరోగ్య వైద్య కుటుంబ సంక్షేమ శాఖ తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన కరదీపికను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య గారు సోమవారం సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈకరదీపిక వైద్యాధికారులకు చాలా ఉపయుక్తంగా ఉంటుందని అన్ని కార్యక్రమాలను విజయవంతం చేయడంలో అలాగే ప్లానింగ్ మరియు సిబ్బందికి శిక్షణ అందించేందు కు ఉపయోగపడుతుంది అన్నారు . అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ రూపొందించిన చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించిన కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ గారు ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీ వెంకట్ రెడ్డి ,జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ గణేష్ ,డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఎ అప్పయ్య ,డిఆర్డిఓ శ్రీ మేన శ్రీను ,జిల్లా పరిషత్ సీఈవో శ్రీమతి విద్యుల్లత,హనుమకొండ పరకాల ఆర్డీవోలు శ్రీ నారాయణ ,శ్రీ రమేష్ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి వాసంతి,జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి జయంతి మరియు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల పోషణ సంరక్షణ చట్టం పై అవగాహన సదస్సు

*ప్రభాతవార్త సుబేదారి:*

తల్లిదండ్రుల పోషణ సంరక్షణ చట్టం 2007పై హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, హెల్ప్ ఏజ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి క్షమా దేశ్ పాండే హాజరై మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా న్యాయ సేవలను అందిస్తుందని అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందిస్తున్న సేవలను అందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అదరపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా అధికారులందరూ సంబంధిత కార్యాలయాలన్నింటిలోనూ వృద్ధులకు ప్రత్యేక సేవలను అందించాలని అన్నారు. కార్యాలయాలకు వచ్చే వృద్ధులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సత్వర సేవలందించాలని పేర్కొన్నారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల్లో



వయోవృద్ధుల చట్టంపై అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వయోవృద్ధులను వారి పిల్లలు, కుటుంబీకులు పట్టించుకోనట్లయితే రెవెన్యూ డివిజనల్ ఆధికారి కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె. నారాయణ, హెల్ప్ ఏజ్ ఇండియా సంస్థ అధికారి శ్యాం కుమార్, ఎఫ్ఆర్వో రవికృష్ణ, ఇతర జిల్లా అధికారులతో పాటు వయోవృద్ధుల సంక్షేమ సంస్థ విద్యారణ్యపురి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి గారికి సతివియోగం

*రాయపర్తి ప్రభాతవార్త నవంబర్ 25*



రాయపర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కుందూరు రామచంద్ర రెడ్డి గారి సతీమణి ఈరోజు కొద్ది సేపటి క్రితమే మరణించారు. అనారోగ్యంతో ఓల్డ్ ఏజ్ కారణంగా మరణించారు. వీరి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు నాయకులు రైతులు, నివాళులరి ్పంచారు.

## నిబంధనలు పాటించని ప్రైవేటు హాస్పిటల్ల పై చర్యలు తీసుకోవాలి

*నవంబర్ 25, ప్రభాతవార్త బాలసముద్రం:*

డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతిహనుమకొండ: ప్రభుత్వ నిబంధనలు పాటించని హనుమకొండ నగరంలోని ప్రైవేటు హాస్పటలపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జిల్లా కార్యదర్శి తిరుపతి, అధ్యక్షులు కిషోర్, సహాయ కార్యదర్శి ఒర్సు చిరంజీవి హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్య కు వినతిపత్రం అందజేశారు. ప్రైవేటు హాస్పిటల్లో అరికట్టడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు వైద్యం పేరుతో విపరీతంగా పైసలు వసూలు చేస్తూ దోచుకుంటున్నారని, టెస్టులు స్కానింగ్ లో కమిషన్లు తీసుకుంటున్నారని, ఓపి,ఐపీల పేర్లతో ఎవరికి వారే ఇష్టానుసారంగా ఫీజులు పెంచుకుంటూ పేషెంట్లను దోచుకుంటున్న ఇప్పటివరకు ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని, కాకాజి కాలనీలో నివాసం ఉండే ఇండ్లలో హాస్పటలను ఏర్పాటు చేసుకొని కనీసం పార్కింగ్ స్థలాలు కూడా లేవని, జిల్లా కేంద్రంలోని ఇంత దోపిడీ జరుగుతున్న కనీసం జిల్లా స్థాయి



అధికారులు పర్యవేక్షణ లేదని, అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ప్రైవేటు హాస్పటల్ యజమాన్యాలు రెచ్చిపోతున్నారని ఇప్పటికైనా స్పందించి నిబంధనలు పాటించని అధిక పైసలు వసూలు చేస్తున్న ప్రవేట్ హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ నేతలు కోరారు.

## రేపు పంచారామానికి చివరి బస్సు వరంగల్ I డిపో మేనేజర్ వంగల మోహన్ రావు.

*నవంబర్ 25, ప్రభాతవార్త బాలసముద్రం*



:కార్తీక మాసం చివరి రోజు సందర్భంగా రేపు అనగా 27 11 2024 బుధవారం సాయంత్రం 6 గంటలకు సూపర్ లగ్జరీ బస్సు హనుమకొండ బస్టాండ్ నుండి బయలుదేరుతుందని వరంగల్ 1 డిపో మేనేజర్ శ్రీ వంగల మోహన్ రావు ఒక ప్రకటనలో తెలియ ేజేశారు. బుధవారం సాయంత్రం 6 గంటలకు హనుమకొండ బస్టాండ్ లో బయలుదేరి మరుసటి రోజు అనగా గురువారం ఉదయం అమరావతి వెళ్లి అక్కడి నుండి భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట తదితర ప్రదేశాలలో ఒకేరోజు ఐదు క్షేత్రాలను దర్శించుకొని గురువారం రాత్రి తిరిగి బయలుదేరి శుక్రవారం ఉదయం హనుమకొండకు చేరుకుంటుందని తెలియజేశారు. పెద్దలకు 2300 వందలు, పిల్లలకు 1400 వందలు అని టికెట్లు కావలసిన వాళ్లు ఆన్లైన్ లో బుక్ చేసుకోవచ్చని, లేదా బస్టాండ్ బుకింగ్ కౌంటర్ల వద్ద టికెట్లు బుక్ చేసుకోవచ్చని తెలియజేశారు. కార్తీకమాస చివర రోజు సందర్భంగా ఈ అవకాశాన్ని భక్తులందరూ వినియోగించుకోవాలని వరంగల్ 1 మేనేజర్ వంగల మోహన్ రావు ఒక ప్రకటనలో తెలి యజేశారు.

## తహరాపూర్ గ్రామంలో శివాలయ ధ్వజస్తంభ,వినాయక విగ్రహ ప్రతిష్టాపన.

*శాయంపేట నవంబర్ 25, ప్రభాతవార్త:*

శాయంపేట మండలం తహరాపూర్ గ్రామంలో శివాలయ ధ్వజస్తంభ,వినాయక విగ్రహ ప్రతిష్టాపన 25.26.27 తేదీలలో నిర్వహిస్తున్నట్లు గ్రామ ఆలయ అభివృద్ధి కమిటీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామంలోని అన్ని కుల సంఘాల పెద్దమనుషుల ఏకాభిప్రాయం తోటి నిర్ణయించిన గ్రామ పురోహితులు కాసుల చంద్రశేఖర శాస్త్రి, కాసుల గోపికృష్ణ , కొరిడే నారాయణదత్తశర్మ, జన్మంచి నాగరాజు శర్మ, గుండా రాఘవేంద్ర శర్మ,ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ట జరుగుతుందని వెల్లడించారు. కావున భక్తులు, భక్తజన బంధువులు వచ్చి ఇట్టి ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని కృపకు పాత్రులు కాగలరని కోరారు.ఈ కార్యక్రమానికి ఆహ్వానించువారు, కేతిపెల్లి ఆదిరెడ్డి,



పున్నం రామ్ రెడ్డి, పున్నం పురుషోత్తం రెడ్డి, జిన్న రాజేందర్, పాకాల ప్రతాపరెడ్డి, నిమ్మల మహేందర్, బడుగు రవీందర్, గాజర్ల పెద్ద సదానందం, నిమ్మల రమేష్, చందనాల సునీల్,రేణుకుంట్ల సదయ్య, కొమ్ముల విజయ్ కుమార్ నాని,భక్తులు భక్తజన బంధువులు వచ్చి ఇట్టి ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## కేయూలో సింపోజియం

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 25 ప్రభాతవార్త :*

కేయూ పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఒకరోజు జాతీయ సింపోజియం అస్పిరేషన్స్, ప్రమిసెస్ అండ్ పొలిటికల్ పర్ఫార్మెన్స్ ఆఫ్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై ఈనెల 27వ తేదీ ఉదయం విశ్వవిద్యాలయ సెనెట్ హాల్లో నిర్వహిస్తున్నట్లు విభాగ అధిపతి డా.సంకేనేని వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సింపోజియంకు ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి విచ్చేస్తారని, గౌరవ అతిథులుగా ఆచార్య పి.మల్లారెడ్డి, ఆచార్య టి.మనోహర్, ఆచార్య బి.సురేష్‌లాల్, ఆచార్య ఆర్.మల్లికార్జునరెడ్డి, ఆచార్య వి.రామచంద్రం విచ్చేస్తారని, ప్యానల్ స్పీకర్స్‌గా ఉస్మానియా యూనివర్సిటీ చరిత్ర విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య అడపా సత్యనారాయణ, ఉస్మానియా యూనివర్సిటీ సోషల్ సైన్స్ విభాగ విశ్రాంత డీన్ ఆచారన కె.శ్రీనివాసులు, కేయూ పొలిటికల్ సైన్స్‌విభాగ విశ్రాంత అధ్యాపకులు డా.ఎ.హరిప్రసాద్ పాల్గొంటారని, ఈ సింపోజియంకు బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొనాలని ఆయన కోరారు.



# సెంట్రలైజ్డ్ కిచెన్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

**వంట కార్మికుల అక్రమ తొలగింపును నిరోధిస్తూ జిఓ విడుదల చేయాలి**

**వంట కార్మికులకు ఇస్తామన్న రూ 10 వేల వేతన హామీని అమలు చేయాలి**



**ములుగు, నవంబర్ 25, ప్రభాతవార్త :** తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ములుగు జిల్లా సమితి సమావేశం గున్నాల రాజకుమారి అధ్యక్షతన రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో జరిగినది ఇట్టి సమావేశంలో పాల్గొన్న తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ,గత 22, సంవత్సరాలుగా స్వంత డబ్బులు పెట్టి పాఠశాలలో వంటలు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తూ పెట్టిన పెట్టుబడి బిల్లులు, వేతనాలు, నెలల తరబడి పెండింగ్లో ఉన్నా వంటలు చేస్తున్న వంట కార్మికులను రకరకాల కారణాలు చూపుతూ ఇంకా కొందరు అధికారులకు నచ్చకపోయినా వంట కార్మికులను తొలగించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఎంతవరకు సమంజసం అన్నారు సంవత్సర కాలంగా కోడిగుడ్ల బిల్లులు, అల్పాహారం బిల్లులు,9,10, తరగతుల విద్యార్థులకు సంబంధించిన బిల్లులు, అయిదు నెలలు గా వంట బిల్లులు పెండింగులో ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న మెనూ చార్జీలకు మార్కెట్లో పెరిగిన ధరలకు చాలా వ్యత్యాసం ఉన్నందున, కోడిగుడ్ల కైతే ప్రభుత్వం రూ, 5 లు చెల్లిస్తుంటే మార్కెట్లో రూ 7 కు లబిస్తుంది మరి రెండు రూపాయలు నష్టం ఎవరు భరించాలి అన్నారు గత పది సంవత్సరాలుగా మెనూ చార్జీలు పెంచకపోతే, విద్యార్థులకు మెనూ ప్రకారం,నాన్యమైన బోజనాలు ఎలా అందిస్తారు. అన్నారు ఈ కారనాలు పరిగణనలోకి తీసుకోకుండా వంట కార్మికుల పై అభాండాలు మోపడం, ఎంత వరకు సమంజసం అన్నారు. కనుక ప్రభుత్వం, అధికారులు స్పందించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే విధంగా మెనూ చార్జీలు తరగతి తో సంబంధం లేకుండా ప్రతీ విద్యార్థికి రూ 25 చెల్లించాలని కోడిగుడ్లు, గ్యాస్, ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. చేయని తప్పులను చేసినట్లు సుపించి కార్మికులను తొగించకూడదు అన్నారు. ఈ సమావేశం అనంతరం కలెక్టర్ కార్యాలయం లోని సూపరింటెండెంట్ గారికి మరియు డిఇఓ కార్యాలయాల సూప రింటెండెంట్ గారికి వినతిపత్రాలు అందించడం జరిగినది పాల్గొన్న వారు ఏఐటియుసి నాయకులు ముత్యాల రాజు.. తెలంగాణ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు, జనగాం రజిత, ప్రధాన కార్యదర్శి దాసరి సరోజన, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా సమితి సభ్యులు కుడుముల సమ్మక్క,సరోజన,పౌర రాధ,మాలగాని కమలక్క,లావణ్య,పధ్మ,లలిత,కౌసల్య,ఆసరిలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు పక్కాగా జరగాలి

*ములుగు, నవంబర్ 25, ప్రభాతవార్త :*



ఖరీఫ్ 2024 25 సీజన్లో ధాన్యం కొనుగోలు పై కలెక్టరేట్ సమావేశం మందిరంలో పౌరసరఫరాల కమిషనర్, హైదరాబాద్ ఆదేశాల ప్రకారం ములుగు జిల్లాలో ఉన్న ధాన్యం కొనుగోలు మరియు దిగుమతులలో ఉన్న సమస్యలపై విచ్చేసిన సంయుక్త కమిషనర్, పౌరసరఫరాలు మరియు సహాయ కమిషనర్ గారల సమక్షంలో అదనపు కలెక్టర్(రెవిన్యూ )గారి అధ్యక్షతన మిలర్లతో సమీక్ష సమావేశం జరిగినది ఈ సందర్భంగా విచ్చేసిన అధికారులు మరియు అదనపు కలెక్టర్ గారు మిలర్లకు పలు సలహాలు సూచనలు జారీ చేశారు. ముఖ్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు వచ్చిన ధాన్యం ఎఫ్ ఏ క్యూ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నదో లేదో పరిశీలించిన తర్వాత ఎటువంటి కోత విదంచకుండా దిగుమతి చేసుకోవలెనని, ఇటువంటి విషయంలో ఏ మిల్లరైనా అవకతవకలకు పాల్పడినచో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిదంగా అట్టి మిలర్లపై చర్య తీసుకోవటం తో పాటు, అట్టి మిల్లును భవిష్యత్తు లో ఎటువంటి బిజినెస్ చేయకుండా రద్దు చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశం లో మోహన్ కుమార్ రాథోడ్ సంయుక్త కమిషనర్, వెంకటేశ్వర్ రావు సహాయ కమిషనర్,పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాంపతి గారు, పౌరసరఫరాల అధికారి ఫైజల్ హుస్సేన్,డి సి ఓ సర్దార్సింగ్, మిలర్ల అధ్యక్షులు బాధం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన విజయోత్సవాలపై సారథి కళాకారుల కళాయాత్ర

*వాజేడు ప్రభాత వార్త*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 6 గ్యారంటీల పథకాల ప్రజల్లో చైతన్యం కల్పించడానికి ఈనెల 19వ తేదీ నుండి డిసెంబర్ 7 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాల లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ములుగు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పర్యవేక్షణలో తెలంగాణ సాంస్కృతిక సారధి ఎండి రహీముద్దీన్ కళా బృందం సోమవారం వాజేడు మండలం పెద్ద గొల్లగూడెం, జగన్నాథ పురం, చెరుకూరు గ్రామాలలో ఆరు గ్యారంటీల పథకాలను వివరిస్తూ కళాయాత్ర నిర్వహించారు. ఒక్కొక్క పథకాన్ని వివరిస్తూ ఆటపాటలతో చైతన్యం కల్పించారు. ప్రజలు మూఢనమ్మకాలను నమ్మొద్దని పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యం కాపాడుకోవాలని పాటల ద్వారా వివరించారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి సద్విని పరుచుకోవాలి అనే ఉద్దేశంతో ప్రజాపాలన విజయోత్సవాల కళాజాత నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో రహీముద్దీన్, మార్త రవి, రాగుల శంకర్ రేలా విజయ్, అమ్మ పాట తిరుపతి,గోల్కొండ నరేష్, శ్రీలత, శోభ, పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రీడల్లో గురుకులం విద్యార్థుల ప్రతిభ



**వాజేడు ప్రభాత వార్త :** జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో వాజేడు తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. ఆదివారం జాకారం లో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో వాజేడు గురుకులం విద్యార్థులుఅమృత వర్షిణి 400 మీటర్ల రన్నింగ్, బ్లెస్మిత వరుణి 600 మీటర్లు రన్నింగ్, నవ్య శ్రీ 100 మీటర్ల రన్నింగ్ లాంగ్ జంప్, జోష్ణ జావిలిన్ త్రో, సమీరా 300 మీటర్ల రన్నింగ్ లో ప్రతిభ కనబరిచి జోనల్ క్రీడాలకు ఎంపికయ్యారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్మయి ప్రసంశించారు.




## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.




**ములుగు, నవంబర్ 25, ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 31 ఫిర్యా దులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జ్ సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ ఎన్. గోపాల్ రావు, సి పి ఓ ప్రకాష్, డి డి పోచం, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సి కార్పొరేషన్ ఈ డి తుల రవి, డి ఈ ఓ పాణిని,ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో మంత్రి సీతక్క పర్యటన

**చల్వాయి లో నూతన అంగన్వాడీ భవన శంకుస్థాపన**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలోని మంగళవారం నాడు చల్వాయి గ్రామంలో నూతన అంగన్వాడీ భవన శంకుస్థాపన కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాబి . వృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి వర్యులు దనసరి సీతక్క ,ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్, ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేస్తున్నారని. కావున జిల్లా నాయకులు మండల నాయకులు,గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొనిమంత్రి సీతక్క పర్యటనను విజయవంతం చేయాలనిసోమవారం నాడు మండల అధ్యక్షుడు వెంకటకృష్ణ తెలిపారు.

## ఎస్ టి యు ములుగు మండల శాఖ అధ్యక్షుడిగా మహ్మద్ హమీద్, ప్రధాన కార్యదర్శి గా డేగల రమేష్ ఏకగ్రీవ ఎన్నిక

*ములుగు, నవంబర్ 25, ప్రభాతవార్త :*





ములుగు లోని ఎస్ టి యు భవన్ లో నిర్వహించిన కౌన్సిల్ సమావేశం లో ఎస్ టి యు ములుగు మండల కమిటీ ఎన్నిక నిర్వహించడం జరిగింది ములుగు మండల శాఖ అధ్యక్షులు గా హమీద్, ప్రధాన కార్యదర్శి గా డేగల రమేష్, అసోసియేట్ అధ్యక్షులు గా ఇజ్జగిరి ఆగయ్య ఉపాధ్యక్షులు గా పాడియ రవి మహిళా ఉపాధ్యక్షులు గా కల్యాణపు రాణి కార్యదర్శులు గా సంతోష్, రాజు మహిళా కార్యదర్శిగా రాణి గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నిక కు ఎన్నికల అధికారిగా జిల్లా అధ్యక్షులు శిరుప సతీష్ కుమార్ గారు, పరిశీలకులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు సోలం కృష్ణయ్య గారు వ్యవహారించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ళ మధుసూదన్, జిల్లా ఉపాధ్యక్షులు బండారి జగదీష్, మూడ్ కసన్ సింగ్, హెడ్ క్వార్టర్ కార్యదర్శి దాసరి రామ్మూర్తి, జిల్లా కార్యవర్గ సభ్యులు జయశ్రీ, గోవర్ధన్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# మన్యం బడిలో మట్టిలో మాణిక్యం ఈ బాలిక

మండల వ్యాప్తంగా అభినందనల వెల్లువ

కాటాపురం హైస్కూల్‌లో విద్యార్థుల్లో కెల్లా టాపర్

ఆ బాలిక డ్యాన్స్ చూస్తే ఆశ్చర్యపోవాల్సిందే

కళ్లు చమ్మగిల్లేలా డ్యాన్స్ చేస్తుంది

జన్మించింది పేదరికంలోనైనా హైస్కూల్‌కు వన్నె తెస్తుంది



**తాడ్వాయినవంబర్ 25, ప్రభాతవార్త :** మన్యం బడిలో చదువుతున్న ఈ బాలిక మట్టిలో మాణిక్యంగా ఎదుగు తుంది. నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికీ 6వ తరగతి చదువుతూ ఎందులోనూ తీసిపోను అనే విధంగా అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం,కాటాపురం హైస్కూల్‌లో చదివే విధ్యార్థుల్లో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివే అందరికీ వారం రోజుల క్రితం డ్యాన్స్, క్విజ్ పోటీలు పెట్టారు.ఈ పోటీల్లో ప్రతిభను కనబరిచి చూపరులను ఆకట్టుకునే విధంగా డ్యాన్స్ చేస్తుంది. 6వ తరగతి చదువుతన్న రాసూరి సృజన చేసిన డ్యాన్స్ మూడు విధాలుగా పోలి ఉంది. కూచిపూడి, కదక్కేలి, క్లాసికల్ యథేచ్ఛగా చేస్తూ చూపరులను ఆశ్చర్య పరిచింది. అంత చిన్న వయస్సులో తనతో పోటి పడిన పై తరగతుల బాలికలను సైతం వెనుకబడేసింది. తనకు కేటాయించిన సమయంలో ఎలాంటి అలసట చెందకుండా నృత్యం చేసింది. హెడ్ మాస్టర్, విద్యాకమిటీ చైర్మన్ పాలకుర్తి రోజ, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు మంత్ర ముగ్దులైయ్యారు. అంతే కాకుండా రాసూరి సృజనను అభినందించారు . హైస్కూల్ స్థాయిలోనే కాకుండా మండలస్థాయి, జిల్లా స్థాయిలో రాణించాలని కోరారు. ఈ స్కూల్ నుండి వాలీ బాల్ పోటీలకు రాష్ట్ర స్థాయిలో ఎంపికైన అజయ్‌లానే సృజన కూడా పై స్థాయికి ఎదగాలని ఆకాక్షించారు ఇప్పటికే హైస్కూల్‌కు కీర్తి ప్రతిష్టలు తె స్తున్నారు. విద్యార్థులు పై స్థాయి క్రీడా పోటీలకు వెళ్లేందుకు ఆర్థిక స్తోమతను, ప్రోత్సాహాన్ని చ్చేవిధంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ చొరవ చూపాలని కోరుతున్నారు. రాసూరి సృజన నిరుపేద కుటుంబమైనప్పటికీ పట్టుదలతో, ఆటలు, పాటలతో పాటు క్రీడలో రాణిసుంది .




## పోగొట్టుకున్న ఫోన్ అప్పగించిన పసర పోలీసులు

గోవిందరావుపేట ప్రభాతవార్త



మార్గమధ్యలో పోగొట్టుకున్న విలువ గల స్మార్ట్ మొబైల్ ను పసర పోలీసులు సోమవారం అప్పగించారు. వివరాలు ఇలా ఉన్నాయి.పసర గ్రామానికి చెందిన జక్కుల శ్రీనివాస్ అను వ్యక్తి 15 రోజుల కిందట పసర నుండి గోవిందరావుపేట గ్రామానికి బైక్ మీద వెళుతుండగా మార్గ మధ్యంలో ప్రయాణిస్తుండగా మార్గమధ్యలో విలువ గల స్మార్ట్ ఫోన్ ను పోగొట్టుకోవడంతో, పసర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని సి.ఈ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ని సి ఈ ఐ ఆర్ ఆపరేటర్ కానిస్టేబుల్ అశోక్ సహాయంతో వెబ్సైట్ ద్వారా వివరాలను పొందపరచిరని లొకేషన్ ఆధారంగా కనిపెట్టి సోమవారం నాడు జక్కుల శ్రీనివాస్ కు పసర ఎస్సై అచ్చు కమలాకర్ పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే ఫోన్ పోయిన ఎడల పసర పోలీస్ స్టేషన్ ని సంప్రదిస్తే పోయిన ఫోన్ సి, ఈ, ఐ,ఆర్,యాప్ ద్వారా కనిపెట్టవచ్చు అని ఎస్సై కమలాకర్ తెలిపారు.

## పొగాకు పదార్థాలను సేవించవద్దు

ప్రభాతవార్త కన్నాయిగూడెం



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాలతో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలో టుబాకో ఫ్రీ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడజరిగింది.ఈకార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్స్ లత, లక్ష్మి నారాయణ, కవిత ఆశ్రమ పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయులను సమావేశపరచి పొగాకు యొక్క వివిధ రూపాలలో గుట్కా పాన్ పరాగ్ బీడీ సిగరెట్ వ్యక్తి ఆరోగ్యానికే, కాకా సమాజ ఆరోగ్యానికి కూడా చేటు చేస్తుందని తెలియజేశారు. ధూమపానం కు బానిస అవ్వడం వల్ల ఊపిరితిత్తుల సమస్యలు నరాల బలహీనతలు క్యాన్సర్ బారిన పడుతున్నారని చిన్నారులు ఇటువంటి వ్యసనాల జోలికి పోవద్దని తెలిపారు.అనంతరం వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఆశ్రమ పాఠశాల సిబ్బంది మరియు పిల్లలతో ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్స్ లత, లక్ష్మీ నారాయణ, కవిత ప్రధానోపాధ్యాయులు, ఆశ్రమ పాఠశాల సిబ్బంది మరియు ఆశాలు పాల్గొన్నారు.

## మండలంలో ప్రజాపాలన కళాయాత్ర పర్యటనా

ప్రభాతవార్త కన్నాయిగూడెం



జిల్లా కలెక్టర్ ,సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారధి గోల్కొండ బుచ్చన్న బృందం చేత రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా ప్రజాపాలన కళాయాత్ర ఈరోజు ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం ముప్పనపల్లి, ఏటూరు గ్రామాల్లో సంక్షేమ, అభివృద్ధి పథకాలపై కళాజాత నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజా ప్రజాపాలన కళాయాత్రతో పల్లె పల్లె తిరుగుతూ సంవత్సర కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన ,చేయబోయే పనులపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించారు. ప్రజా పాలన విజయోత్సవ కళా యాత్రలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేస్తూ పథకాల పైన అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు కళాబృంద నాయకులు గోల్కొండ బుచ్చన్న, కనకం రాజేందర్, రామంచ సురేష్, రేలా కుమార్, ఉంద్రాతి భాస్కర్, మొగిలిచర్ల రాము, డ్రైవర్ భద్రయ్య, తిప్పనపల్లి మహేష్, సురేష్ తల్లాడి లు పాల్గొన్నారు...

## అంత రాష్ట్ర చెక్ పోస్ట్ తనిఖీ

వాజేడు ప్రభాత వార్త




మండల పరిధిలోని చెరుకూరు వద్ద ఏర్పాటు చేసిన అంత రాష్ట్ర చెక్ పోస్ట్ ని సివిల్ సప్లైస్ టాస్క్ ఫోర్స్ ఓ యస్ డి ప్రభాకర్ సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇతర రాష్ట్రాల నుండి అనుమతి లేకుండా వచ్చే ధాన్యం రవాణా ను అడ్డుకోవాలని అక్రమ ధాన్యం వాహనాలు సీజ్ చెయ్యాలని సిబ్బందికి సూచించారు.చెక్ పోస్ట్ వద్ద తనిఖీ లు ముమ్మరం చెయ్యాలని రెవిన్యూ సిబ్బంది చెక్ పోస్ట్ వద్ద అందుబాటులో ఉండాలని ఆదేశించారు. చెక్ వద్ద రికార్డ్స్ క్షుణం గా పరిశీలించారు. ఈ కార్యక్రమం లో తహశీల్దార్ వీరభద్ర ప్రసాద్, నాయబ్ తహశీల్దార్ రాహుల్ వర్మ, రెవిన్యూ ఇన్ స్పెక్టర్ కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు

## 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం

ప్రభాతవార్త కన్నాయిగూడెం



బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన సునార్కని సమ్మక్క 36 రోడ్డు ప్రమాదంలో సమ్మక్క మృతిచెందం జరిగింది.సమ్మక్క పెద్ద కర్మకు బుట్టయిగూడెం మాజీ సర్పంచ్ పద్మ చిన్నికృష్ణ,బిఆర్ యస్ నాయకుల ఆధ్వర్యంలో 50 కేజీల సన్న బియ్యం వంట సరుకులు అందజేయడం జరిగింది.మృతులు సమ్మక్క కుటుంబ సభ్యులను పరుమర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి మృతురాలు సమ్మక్క చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపినారు. గ్రామ ప్రజలకు ఏ సమస్య వచ్చినా అన్ని విధాలుగా ఆదు కుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో లీది సెల్ మండల అధ్యక్షులు మావూరి వెంకటయ్య విద్యార్థి సంఘం జిల్లా నాయకులు దుర్గం రాజకుమార్ కావిరి నర్సిరావు కావిరి పోలయ్య జాడి రాజబాబు కుమ్మరి నర్సింహా రావు కుమ్మరి దుర్గారావు గంగయ్య రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఏకోపాధ్యాయ పాఠశాలలకు విద్యార్థులకు నష్టం

**ప్రభాతవార్త కన్నాయిగూడెం** మండలంలోని ఏకో ఉపాధ్యాయులు ఉన్న మండల ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు తిప్పలు తప్పడం లేదు పాఠశాలలోని ఒక్క ఉపాధ్యాయులు ఉన్నచోట సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ చేయడానికి వెళ్లడంతో పాఠశాలలకు తాళాలు వేయవలసిన పరిస్థితి ఏర్పడింది. రాజన్నపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఒక్క ఉపాధ్యాయురాలు ఉండడంతో ఆ ఉపాధ్యాయురాలిని సర్వేలో భాగంగా డాటా ఎంట్రీ విధులు ఒప్పజెప్పడంతో ఆ పాఠశాలకు తాళం వేసి విద్యార్థులను పక్క గ్రామమైన లక్ష్మీపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలకు పంపించినారు. ఒక్క ఉపాధ్యాయులు ఉన్న పాఠశాలల్లో విద్యార్థు లకు ఇబ్బందులు ఉండడంతో ఒక్క ఉపాధ్యాయులు ఉన్న పాఠశాలల ఉపాధ్యాయులను సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ విధుల నుండి ఉపశమనం కలిగించి విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలని ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి



## బీజేపీ గ్రామ భూతు అధ్యక్షులుగా ఎన్నిక

**ప్రభాతవార్త కన్నాయిగూడెం**సోమవారం రోజున కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి సత్యం ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశం కు ముఖ్య అతిధిగా బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి రామరాజు నేత పాల్గొని మాట్లాడుతూ కన్నాయిగూడెం బుట్టాయిగూడెం గ్రామ భూతు అధ్యక్షులను ఏకగ్రీవంగా పానుగంటి రామ్మూర్తి కావేరి సుమన్ కావేరి నాగేశ్వరవు లను బీజేపీ భూతు అధ్యక్షులుగా నియామక పత్రాలు ఇవ్వడం జరిగింది. స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యయాంగా పని చెయ్యాలని అన్నారు. ఈ సమావేశం లో బీజేపీ జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ దుర్గం సమ్మక్క, బీజేపీ మహిళ మోర్చా మండల అధ్యక్షురాలు, పానుగంటి సంగీత, బీజేపీ దళిత మోర్చా మండల అధ్యక్షులు సునార్కని లక్ష్మయ్య, బీజేవైఎం అధ్యక్షులు జనగాం ఆనంద్, ప్రధాన కార్యదర్శి కావేరి ఆనంద్, షోషల్ మీడియా కన్వీనర్ కావేరి రాఖేష్, జనగాం సమ్మయ్య ,జనగాం లక్ష్మి జనగాం వెంకటయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పట్టీ పట్టనట్లుగా అటవీశాఖ వ్యవహారం ... !

**తాడ్వాయి బ్రాంచ్‌లో చెక్ పోస్టు కోసం గుడిసెవేసి విదిలేశారు**

**స్మగ్లర్లు కలపను యథేచ్ఛగా పట్టణాలకు రవాణా**

**అటవీశాఖ మండల స్థాయి అధికారులకు చీమ కుట్టినట్లుగా లేదు**

**పర్యాటకులు వన కుటీరాలకు రాకుండా రోడ్ల వెంట చెట్ల కింద విహారం**

*తాడ్వాయి, నవంబర్ 25, ప్రభాతవార్త:*

అభివృద్ధి పట్టీ పట్టనట్లుగా అటవీశాఖ అధికారులు వ్యహరిస్తున్నారు. మండల కేంద్రంలోని తాడ్వాయిలో చెక్ పోస్టు కోసం ఫారెస్టు అధికారులు గుడిసెను వేశారు. మళ్లీ ఏమైందో కాని ఆ గుడిసెవైపు కన్నెత్తి చూడటం లేదు. దానిని పట్టించుకోకుండా వదిలేశారు. చెక్ పోస్టు లేక పోవడంతో స్మగ్లింగ్ రవాణా యథేచ్ఛగా సాగుతుంది. జలగలంచ వాగు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టు మాత్రం కేవలం ఇసుక లారీల వద్ద వసూళ్లు మాత్రమే చేస్తుంది. చిన్న చిన్న వాహనాలను మాత్రం పట్టించుకోకుండా వదిలేస్తున్నారు. అదేమి చోద్యమో కాని అధికారులకు లేని పట్టింపు తమకెందుకు అని మండల స్థాయి సిబ్బంది చూసి చూడటన్లు చూస్తున్నారు. మంగపేట వైపు నుండి ఇటు వాజేడు, వెంకటాపురం వైపునుండి గంజాయి, కలప స్మగ్లింగ్ బొలోరో వాహనాల్లో తాటిపత్రిలు కట్టి రవాణా చేస్తున్నారు. చెక్ పోస్టు ఏర్పాటు చేసినా వాళ్లు అనుమానం వచ్చి వాహనాన్ని ఆపి తనిఖీ చేస్తే స్మగ్లింగ్ చేసే దొంగలు పట్టుబడే అవకాశం ఉంది. కానీ అలా చేయకుండా కేవలం ఇసుక లారీలు మాత్రమే తనిఖీలు చేస్తున్నారు. చిన్న చిన్న వాహనాలు వదిలేస్తున్నారు. ఇదిలా ఉండగా, కాటాపురం మీదుగా బయ్యారం, మణుగూరు, భద్రాచలం, కొత్తగూడెం, చర్ల ఏరియాల నుండి కూడా పగలే కాకుండా రాత్రి వేళల్లో వాహనాల్లో మార్కెట్లకు, మహా నగరాలకు రవాణా చేస్తున్నారు. వారం రోజుల క్రితం పస్రలో జరిగే మంగళవారం జరిగే అంగడిలో పోలీసులకు అనుమానం వచ్చి తనిఖీ చేస్తే గంజాయి ప్యాకెట్లు పట్టుబడటం కలకలం రేపింది. కూరగాయల మార్కెట్‌లో గంజాయి విక్రయించడం పోలీసులను ఆశ్చర్యులను చేసింది. దీనిని బట్టి చూస్తే అటవీశాఖ కేవలం అడవులపైనే కాకుండా నిఘా నేత్రం చేపట్టవచ్చు. కానీ తమకెందుకులే అనే విధంగా నిర్లక్ష్యం వ్యహరిస్తున్నారు.. అబివృద్ధి అనేది ప్రజల కోసమే కధా. ప్రజలు చెల్లించిన డబ్బుతోనే ప్రభుత్వం వివిధ శాఖల ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తుందనే విషయాన్ని విస్మరించి అటవీశాఖ తనదైన శైలిలోనే నడస్తున్నారు.



## జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌ను విజయవంతం చేయాలి..

**-జిల్లా విద్యాశాఖ అధికారి యం.రాజేందర్**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ సంస్థ-హైదరాబాద్ నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ న్యూఢిల్లీ వారి ఆదేశానుసారంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో డిసెంబర్ 7,8తేదీలలో శాంతినికేతన్ హైస్కూల్(ఓల్డ్ గుడ్ మార్నింగ్ హైస్కూల్)లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ఇన్స్‌ఫైర్ మేళ నిర్వహించబడునని జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి యం.రాజేందర్ సోమవారం ప్రకటనలో తెలియజేశారు. సైన్స్ ఫేయిర్‌కు సబ్‌థీమ్ ఆధారంగా నిర్వహించబడుతుందని తెలిపారు. ఆహారం, ఆరోగ్యం, పరిశుభ్రత, రవాణా మరియు కమ్యూనికేషన్, సహజ వ్యవసాయం, విపత్తు నిర్వహణ, మ్యాథమెటికల్ మోడలింగ్, కంప్యూటేషనల్ థింకింగ్, వ్యర్థాల నిర్వహణ, రిసోర్స్ మేనేజ్మెంట్‌పై సబ్ థీమ్‌ల ఆధారంగా ప్రాజెక్టులను విద్యార్థులను తయారు చేయించి ప్రదర్శించాలని తెలిపారు. ఇట్టి సైన్స్‌ఫేయిర్‌లో అన్ని యాజమాన్యాలు అయినటువంటొ ప్రాథమికోన్న, ఉన్నత పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్, మహత్మ జ్యోతిరావు పూలే, మైనారిటీ, గురుకుల పాటశాలలు, ఆశ్రమ పాఠశాలలు మరియు ప్రయివేట్ పాఠశాలలె పాల్గొనవలసిందిగా జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ తెలిపారు. కార్యక్రమాన్ని మండల అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సైన్స్ టీచర్లు,, గైడ్ టీచర్లు, అధికారులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కార్తీక చివరి సోమవారం కోటగుళ్లలో భక్తుల కోలాహలం..

**-ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తహసిల్దార్ అంబటి రజిత, ఎస్ఐ సాంబమూర్తి దంపతులు**

**-గణపేశ్వరునికి రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక ఆలంకరణ**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

కార్తీకమాసం చివరి సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్ల గణపురం మండలం కోటగుళ్లకు భక్తులు పొటెత్తారు. ఉదయం గణపతి పూజతో అర్చకులు జూలపల్లి నాగరాజు కార్యక్రమాలు ప్రారంభించగా తాసిల్దార్ అంబటి రజిత, సిసిఎస్ ఎస్ఐ మచ్చ సుచరిత సాంబమూర్తి దంపతులు రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు నందీశ్వరుడు తులసి కోట, నాగదేవుని వద్ద దీపాలను వెలిగించి దీపదానాలు చేశారు. రుద్రాభిషేకం అనంతరం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారిని పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాల అనంతరం తాసిల్దార్ అంబటి రజిత, ఎస్ సాంబమూర్తి సుచరిత దంపతులకు అర్చకులు నాగరాజు శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.





## సివిల్ వివాదాలను కోర్టుల్లో పరిష్కరించుకోవాలి..

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

సివిల్ వివాదాలను కోర్టుల్లో పరిష్కరించుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే సూచించారు. సోమవారం జిల్లా



పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యాక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై వచ్చిన 18మంది నుండి ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించి, వాటిని చట్ట ప్రకారం పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. అలాగే ప్రజల ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచరాదని, వాటిని వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. అలాగే శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని అన్నారు. ప్రస్తుతం సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అత్యవసర సమయంలో డయల్ 100కు ఫోన్ చేయాలని ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమవేశపు హాలులో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరన మాట్లాడుతూ..సమస్యను పరిష్కరించాలని ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే రాష్ట్రస్థాయిలో జరుగుతున్న ప్రజావాణి నుండి కూడా జిల్లాకు సంబంధించి వచ్చిన దరఖాస్తులు పరిష్కరించి ప్రజావాణి వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులు సత్వర పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు వారి వారి కార్యాలయ పరిధిలో ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించుకోవాలని ఆదేశించారు. సమస్య పరిష్కారానికి అందచేసిన దరఖాస్తుదారునికి సమస్య పరిష్కార స్వభావంపై లిఖితపూర్వకంగా సమాచారం అందించాలని ఆయన పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం చాలా ముఖ్యమైనదని దరఖాస్తులు పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని ఆయన తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 54 మంది దరఖాస్తులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, ఆర్డిఓ మంగిలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే

*నర్సంపేట, నవంబర్ 25, ప్రభాతవార్త*

పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ని హైదరాబాద్‌లోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి వరంగల్ జిల్లా తాజా రాజకీయ పరిస్థితులపై ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు.



# బాధితుల ఫిర్యాదును పట్టించుకోని బల్దియా కమిషనర్

## కమిషనర్ తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్న ప్రజలు

## తల పట్టుకుంటున్న అధికారులు

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్

కార్పొరేషన్ ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆయా శాఖలకు చెందిన అధికారులచే ఒకే వేదికను ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి వేదికకు ఆ శాఖకు సంబంధించిన ఉన్నతాధికారులే ప్రజల నుంచి స్వీకరించి ఆయా విభాగాల అధికారులకు ఫిర్యాదులను అందించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలి. కానీ గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ కమిషనర్ ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని గ్రీవెన్స్ ప్రజావాణికి వినతులు ఇవ్వడానికి విచ్చేసిన ప్రజలు అంటున్నారు. నగరం నలుమూలల నుండి బాధితులు ఎన్నో సమస్యల పై సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ కు వస్తూ ఉంటారు. కానీ వారి సమస్యలను మానవీయ కోణంలో పరిష్కరించే దిశగా బల్దియా అధికారులు చొరవ చూపడం లేదనే విమర్శలు ఉన్నాయి. దీనికి తోడు ప్రస్తుత కమిషనర్ ప్రజల సమస్యలను ఓపిగ్గా వినే పరిస్థితి గానీ క్షేత్రస్థాయిలో వినతులను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా కమిషనర్ అనుసరిస్తున్న తీరుపై మేం ఎవరికీ చెప్పుకోవాలని బల్దియా లో కొంతమంది అధికారులు సిబ్బంది తలలు పట్టుకుంటున్నారని బల్దియా కార్యాలయంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. నిన్న సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 45వ డివిజన్ మడికొండకు చెందిన కొంతమంది మహిళలు కాలనీ వాసులు కాలనీలో ఉన్న సమస్యలపై కమిషనర్ కు వినతి పత్రం సమర్పించేందుకు వేచి ఉండగా ప్రజావాణి కార్యక్రమం సమయం అయిపోయిందని బయటకు వచ్చి కమిషనర్ వెళ్తున్న క్రమంలో కొంతమంది బాధితులు కమిషనర్ ను అనుసరించగా వారిని ఏమాత్రం పట్టించుకోకుండా తన వాహనంలో వెళ్లిపోయారు. తమను పట్టించుకోకుండా వెళ్లిపోయిన కమిషనర్ తీరుపై బాధితులు ఆగ్రహం వ్యక్తంచేశారు. చివరకు అక్కడే ఉన్న అడిషనల్ కమిషనర్ ఇసంపల్లి జోన్నా వారిని శాంతింప చేసి వారి ఫిర్యాదులను స్వీకరించారని సమాచారం. ఇట్టి అంశంపై అడిషనల్ కమిషనర్ ను చరవాణిలో వివరణ కోరదామని వార్తా ప్రతినిధి సంప్రదించగా ఆయన కూడా స్పందించలేదు.



# సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేయాలి

## జిల్లాకు విచ్చేసిన కేంద్ర ప్రభుత్వ సెక్రటేరియట్ అధికారులు

## ముఖాముఖిలో మాట్లాడిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్

కార్పొరేషన్ జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సంక్షేమ, అభివృద్ధి పథకాలు సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతున్నదని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శార ద తెలిపారు. వివిధ పథకాల అధ్యయనంతో పాటు చారిత్రక, సాంస్కృతిక, పర్యాటక ప్రాశస్త్యం కలిగిన వరంగల్ నగరం, నర్సంపేట ఇకో టూరిజం సందర్శించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సెక్రటేరియట్ కు చెందిన 8 మంది డి..స్థాయి అధికారుల బృందం శిక్షణ కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లాలో ప్రజల సామాజిక, ఆర్థిక అంశాల అధ్యయన నిమిత్తం జిల్లాకు రాగా, సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వారితో ముఖాముఖి మాట్లాడారు.. ఈ సందర్భంగా వరంగల్ జిల్లాలో వ్యవసాయం, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి సంస్థ, మహిళా శిశు సంక్షేమం, మిషన్ భగీరథ తదితర శాఖలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ఆయా శాఖల అధికారులు వివరించారు.డిసెంబర్ 3వ తేదీ వరకు జిల్లాలో పర్యటకాగా కేంద్ర ప్రభుత్వ డి లెవల్ అధికారుల బృందం నవంబర్ 24 నుండి డిసెంబర్ 6వ తేదీ వరకు హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ నిమిత్తం రాగా, వరంగల్ జిల్లా లో ప్రజల జీవన పరిస్థితుల అధ్యయనం నిమిత్తం ఈనెల 25 నుండి డిసెంబర్ 3వ తేదీ వరకు జిల్లాలోని ఎంపిక చేసిన గ్రామాలలో పర్యటించనున్నారు. నర్సంపేట, వర్ధన్నపేట మండలాల్లోని లక్నేపల్లి, మాగ్దుమ్పూర్, గ్రామాల్లో, మ్యూనిసిపాలిటీలలో పర్యటించి అక్కడి ప్రజల జీవన పరిస్థితులు, సామాజిక, ఆర్థిక అంశాలపై అధ్యయనంతో పాటు అక్కడే బస చేయనున్నారు. కాగా ఈ బృందానికి నోడల్ అధికారిగా డీఆర్డీఓ కౌసల్యాదేవి వ్యవహరించనున్నారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ కౌసల్యాదేవి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, మిషన్ భగీరథ ఈఈ వెంకటరమణ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జిల్లా శిక్షణ కేంద్రం ప్రాంతీయ మేనేజర్ కుమారస్వామి, తదితరులు హాజరయ్యా



# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## దరఖాస్తులను పరిష్కరించడంలో నిర్లక్ష్యం తగదు

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్

కార్పొరేషన్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించి నప్రజావాణి కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో పాటు అదనపు కలెక్టర్ ఇన్చార్జ్ విజయలక్ష్మి, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, డీఆర్డీఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి లతో పాల్గొని వివిధ సమస్యల పై ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను స్వీకరించడం జరిగింది. సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో మొత్తం దరఖాస్తులు 107 రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యల పై వచ్చిన దరఖాస్తులకు మొదట ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ భూసంబంధిత సమస్యల పై 43, డీఆర్డీఓ 12, కలెక్టరేట్ సూపరింటెంట్ సెక్షన్ 9, డిఎం ఎంహెచ్ఓ 6, జిల్లా విద్యాశాఖ 3, జిల్లా సంక్షేమ శాఖ 1, ఇరిగేషన్ శాఖ 5 ,జిల్లా వ్యవసాయ శాఖ 4, జెడ్పి సీఈఓ 2, జిడబ్ల్యూఎంసీ 6, రీజినల్ కోఆర్డినేటర్ ఆఫీస్ 2, ఉపాధి కల్పన శాఖ 3, సివిల్ సప్లై 2, లీడ్ బ్యాంకు మేనేజర్ 1, జిల్లా పంచాయతీ శాఖ 3 ,ఎస్సీ కార్పొరేషన్ 4 ,ఎండోమెంట్ 1, దరఖాస్తులు వచ్చాయని, వచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వారం వారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించవద్దని ముఖ్యంగా దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా చూడాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి సంబంధిత జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



వరంగల్ వార్త

# ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించండి

## బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే

## కమిషనర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం

## వినతులు స్వీకరించిన కమిషనర్

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్

కార్పొరేషన్ వివిధ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి ప్రజలు అందజేసిన ఫిర్యాదుల పై శ్రద్ధ వహించి వాటిని త్వరగా తిన పరిష్కరించాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని



పురస్కరించుకొని కమిషనర్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని వివిధ సంబంధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ మాట్లాడుతూ ఇటీవల ముఖ్యమంత్రి నగర పర్యటన సందర్భం గా అధికారులు చిత్తశుద్ధి తో విధులు నిర్వహించి విజయవంతం చేశారని అభినందించారు. సర్వే కు సంబంధించిన సమాచార నమోదుకు ఆపరేటర్ లను అందుబాటులో ఉండేలా చూడాలని అదనపు కమిషనర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా.......ఇంజనీరింగ్....21,హెల్త్ సానిటేషన్.........12,ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)..09 ,టౌన్ ప్లానింగ్....42,మంచినీటి సరఫరా..........03,హార్టికల్చర్.....01, మొత్తం = 88 ఇట్టి కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సి ఎం హెచ్ ఓ డా. రాజా రెడ్డి, హెచ్ ఓ రమేష్ , బయలజిస్ట్ మాధవ రెడ్డి, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, సెక్రటరీ అలివేలు, ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాదేకర్ డిప్యూటీ కమిషనర్ లు కృష్ణారెడ్డి, ప్రసన్న రాణి ఎం హెచ్ ఓ డా.రాజేష్, తదితరులు, పాల్గొన్నారు .

# ఢిల్లీకి గ్రేటర్ వరంగల్ మేయర్

## 16వ ఆర్థిక సంఘం సమావేశానికి మేయర్ కు ఆహ్వానం

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్

కార్పొరేషన్ ఢిల్లీలో మంగళ వారం జరగనున్న 16వ ఆర్థిక సంఘం సమావేశానికి హాజరు కావాలని 16వ ఆర్థిక సంఘం ఆహ్వానం అందిన క్రమం లో నగర మేయర్ గుండు సుధారాణి సోమవారం నగరం నుండి ఢిల్లీ కి బయలుదేరి వెళ్లారు. మంగళవారం (నేడు) ఢిల్లీలో 16 వ ఫైనాన్స్ కమిషన్ 10 లక్షల కంటే తక్కువ జనాభా గల నగరాల కేటగిరీకి చెందిన నగరాల జాబితాలో నగరం నుండి మేయర్ ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా నగరం లో వివిధ పథకాల కింద చేపట్టబడి కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమావేశంలో మేయర్ వివరించడంతో పాటు నగరాభివృద్ధి కి అవసరమైన నిధుల గురించి మేయర్ ఆర్థిక సంఘానికి నివేదించనున్నారు.



జనగామ వార్త
జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షా

**- మధ్యాహ్న భోజన పథకం అమలుతీరుపై పర్యవేక్షించాలి**

**- సర్వే డేటా ఆన్‌లైన్ నమోదు వేగం పెంచాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



జిల్లాలోని అన్ని పాఠశాలలు, వసతిగృహాలు, ఆస్పత్రుల్లో అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలును పర్యవేక్షించాలని, అదేవిధంగా సమగ్ర కుటుంబ సర్వే డేటా ఆన్‌లైన్ నమోదు ప్రక్రియలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులందరితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై డేటా ఆన్‌లైన్‌నమోదు ప్రక్రియలో వేగం పెంచాలని, అందుకు సంబంధించిన యాక్షన్‌ప్లాన్‌ను ప్రణాళికాబద్ధంగా రూపొందించుకుని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వారంలోగా నమోదు ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎటువంటి అలసత్వం వహించరాదని, అవసరం మేరకు అదనంగా కంప్యూటర్‌లను ఏర్పాటు చేయాలని, అదనపు డేటా ఎంట్రీ ఆపరేటర్లను తీసుకోవాలని, ఈ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని పాఠవాలలు, వసతి గృహాలు, ఆస్పత్రుల్లో అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించేందుకు డిస్ట్రిక్ట్ ఫుడ్‌సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేశామని, అందుకు గాను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు, రెవెన్యూ) లతో కలిసి రెండు కమిటీలుగా (స్థానిక సంస్థలు) కమిటీలో డీపీఓ, డీఎంసీఎస్ జడ్పీ సీఈవో, జీసీడీఓ సభ్యులుగా ఉంటారని, అలాగే (రెవెన్యూ) కమిటీలో డీఎల్‌పీఓ, డీసీఎస్‌ఓ, డిప్యూటీ జడ్పీ సీఈవో, జిల్లా కోఆర్డినేటర్లు సభ్యులుగా ఉన్నారన్నారు. ఒక్కో కమిటీకి ఆరు మండలాల చొప్పున (స్థానిక సంస్థలు) కమిటీకి జనగామ, లింగాలఘణపురం, బచ్చన్నపేట, నర్మెట, తరిగొప్పుల, రఘునాథపల్లి లను కేటాయించగా, (రెవెన్యూ) కమిటీకి పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల, జఫర్‌గడ్, చిల్పూరు, స్టేషన్‌ఘన్‌పూర్‌లను కేటాయించామని వివరించారు. ఈ మేరకు ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును నిత్యం పర్యవేక్షించాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డీఆర్‌డీవో వసంత, డీఈవో కె.రాము, డీపీఓ స్వరూప, డీఏఓ రామారావునాయక్, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవలని, అలాగే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ జిల్లాలోని వివిధ మండలాల గ్రామాలనుంచి బాధితులు వారివారి సమస్యలపై అర్జీలను కలెక్టర్‌కు సమర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవలని, అలాగే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో సోమవారం తదితర సమస్యలపై 42దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అదేవిధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వాటి పరిష్కారంలో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డీఆర్‌డీవో వసంత, డీఈవో కె.రాము, జిల్లా పౌరసరఫరాల అధికారిని సరస్వతి, డీడబ్ల్యుఓ ఫ్లోరెన్స్, డీఏవో రామారావునాయక్, డీపీవో స్వరూప, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పోతుల రాములు ఆర్థికసాయం

*బచ్చన్నపేట, నవంబరు 25 ప్రభాతవార్త :*



మృతుల కుటుంబాలకు సామాజిక కార్యకర్త పోతుల రాములు ఆర్థికసాయం అందించారు. పోచన్నపేట గ్రామానికి చెందిన మృతులు ఇంజ చంద్రయ్య, నూనె నర్సయ్య కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.5వేల చొప్పున ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో కొక్కలకొండ బాబు, బుడిగె రామచంద్రం, ఈర్ల శివరాములు, వస్పరి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో బెల్టుషాపులు, గుడుంబా బట్టీలపై దాడులు

**- మొత్తం 61మంది బైండోవర్**

**- 48లీటర్ల లిక్కర్ 141లీటర్ల బీర్లు, 57లీటర్ల గుడుంబా స్వాధీనం**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ గతపదిహేను రోజులుగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి 61మందిని బైండోవర్ చేయడం జరిగిందని జిల్లా ప్రహోభిషన్, ఎక్సైజ్ అధికారి సోమవారం తెలిపారు. జనగామ జిల్లాపరిధిలో జనగామ పట్టణ పరిధిలో మద్యం బెల్టుషాపులపై తనిఖీలు నిర్వహించి 15లిక్కర్ కేసులు, పాలకుర్తి పరిధిలో ఐదు లిక్కర్ కేసులు, స్టేషన్‌ఘన్‌పూర్ పరిధిలో మూడు లిక్కర్ కేసులు నమోదు చేయడం జరిగిందని, 23గ్రామాలలో తనిఖీలు నిర్వహించి 24మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందని, ఈసందర్భంగా ఆయా తనిఖీలలో 48లీటర్ల మద్యం, 141లీటర్ల బీరును స్వాదీనం చేసుకొని ముద్దాయిలను స్థానిక తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేయడం జరిగిందన్నారు. అలాగే గుడుంబా అరికట్టడంపై జాయింట్రైడ్స్ నిర్వహించిన 25మందిపై కేసులు నమోదు చేసి 57లీటర్ల గుడుంబాను, ఆరు వాహనాలను స్వాదీన పర్చుకుని 1150లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేయడం జరిగిందన్నారు. మొత్తం 61మందిని బైండోవర్లు చేయడం జరిగిందన్నారు. మద్యం దుకాణాలను కూడా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని మద్యం దుకాణాలన్నీ సుప్రీంకోర్టు ఆదేశాలు, ఎక్సైజ్ శాఖ చట్టం మేరకే అనుమతులు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

*బచ్చన్నపేట, నవంబరు 25 ప్రభాతవార్త :*



ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కట్కూరు గ్రామానికి చెందిన దూసరి సాయిబాబా, ఎనుగుల కరుణాకర్‌ల కుటుంబాలను సోమవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మృతుల కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.10వేలు ఆర్థికసాయం అందించారు. పిల్లల చదువుకు తనవంతు సహకారం ఎప్పటికీ ఉంటుందని, ఎవరూ అధైర్య పడవద్దన్నారు. వీరివెంట గ్రామశాఖ అధ్యక్షులు ముశిని శ్రీశైలం, మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, మాజీ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు ముసిని సునీతరాజు, కోనేటి స్వామి, మండల యూత్ అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి, నాయకులు ముసిని ఎల్లయ్య, రాంబ్రహ్మాం, జానీ బాలయ్య, రవి, యాదగిరి, ఐలయ్య పాల్గొన్నారు.

## జిల్లాలో సమాఖ్యసభ్యులకు జాతీయపురస్కారాలు

**- అభినందించిన కలెక్టర్**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



తెలుగు రాష్ట్రాల స్వయం సహాయక సమాఖ్య సభ్యులకు జాతీయ స్థాయి పురస్కారాలు లభించాయి. ఈసందర్భంగా జనగామ జిల్లాలోని రఘునాథపల్లి నవభారత మండల సమాఖ్యకు సౌత్‌జోన్ స్థాయిలో ప్రథమ బహుమతి గెల్చుకున్నారు. ఈసందర్భంగా సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అభినందనలు తెలియచేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో అవార్డు రావడం అభినందనీయమని, రానున్న రోజుల్లో కూడా మరిన్ని అవార్డులు వచ్చేవిధంగా సమాఖ్యకార్యవర్గం సిబ్బంది కృషిచేయాలని ఆయన కోరారు.

## నేటి నుంచి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కళాప్రదర్శన

*జనగామ టౌన్, నవంబరు 25 ప్రభాతవార్త :*

ఈనెల 26వ తేదీన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్‌హాల్‌లో ఉదయం 10గంటలకు పెద్దఎత్తున సాంస్కృతిక కార్యక్రమాన్ని ఏర్పాటుచేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపైన రైతురుణమాఫీ, మహాలక్ష్మి, గృహజ్యోతి వంటగ్యాస్ రాయితీ, ఉద్యోగాల నియామకాలు, మహిళా శక్తి, ఇతర సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి జిల్లా ప్రజలందరికీ తెలిసే విధంగా టీఎస్‌ఎస్ కళాకారులచే ఈనెల 19నుంచి డిసెంబరు 7వ తేదీ వరకు కళాజాత నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈక్రమంలోనే ఈనెల 26వ తేదీన హైదరాబాద్ నుంచి వస్తున్న నాగరాజు బృంధంచే కళా ప్రదర్శన ఉంటుందని, ఈ సాంస్కృతిక కళాబృందం ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## నెల్లుట్ల పత్తిపరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం నెల్లుట్ల శివారులోని ఓ పత్తిపరిశ్రమలో పత్తిదగ్ధమైన సంఘటన సోమవారం నెలకొంది. లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామంలోని తాజ్ శైలని కాటన్ మిల్‌లో అగ్నిప్రమాదం సంభవించడంతో భారీగా పత్తి దగ్ధమైంది. ఈసంఘటనపట్ల సమాచారం అందుకున్న అగ్నిపమాక సిబ్బంది మూడు ఫైరింజన్ల సాయంతో మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. కాగా, ఈ పత్తి పరిశ్రమలో ప్రమాదం ఎలా సంభవించింది, ఎంతమేర నష్టం వాటిల్లిందనేది తెలియాల్సి ఉంది.



# విఎన్ఆర్ నర్సింగ్ హోమ్‌లో ఉచిత హెల్త్ చెకప్ క్యాంపు

*నర్సంపేట, నవంబర్ 25, ప్రభాతవార్త*

వరంగల్ రోడ్డు వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ విఎం జేయుడు విఎన్ఆర్ నర్సింగ్ హోమ్‌లో ఉచిత హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహించారు. దీనిలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సుమారు 42 మందికి అవసరమును బట్టి బిపి, షుగర్, ఈసిజి, సిబిపి, స్కానింగ్, హెచ్‌బిఏ1సి, ఎల్ఎఫ్‌టి, ఆర్ఎఫ్‌డి వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విఎం జేయుడు మాట్లాడుతూ ఆహార నియమాలు పాటిస్తూ, ప్రతిరోజు నడక, క్రమం తప్పకుండా వ్యాయమం, యోగాసనాలు చేస్తూఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. వరంగల్ రోడ్డు వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగిశెట్టి ప్రసాద్




మాట్లాడుతూ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా రాబోవు డిసెంబర్ ఫస్ట్ ఆంటీ ఎయిడ్స్ డే దినోత్సవం సందర్భంగా మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించబోతున్నామని తెలిపారు. రక్తదానం మహాదానమని ఆపదలో ఉన్న వారిని ప్రాణాలను రక్షించవచ్చిని పిలుపునిచ్చారు. ప్రతిరోజు వాకింగ్లో ఫిట్నెస్ ఆసనాల ట్రైనింగ్ ఇవ్వడం ఏ కాకుండా హెల్త్ పరీక్షలు ఉచితంగా నిర్వహించి మంచి ఆరోగ్య సలహాలు ఇచ్చిన డాక్టర్ జయుడుకి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగిశెట్టి ప్రసాద్ మరియు కార్యవర్గము ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విఎం జేయుడు, డాక్టర్ రవి, కృష్ణ, నాగిశెట్టి ప్రసాద్, మోతె ఇంద్రసేనారెడ్డి, పెండెంభాస్కర్, శ్రీకాంత్, వీరారెడ్డి, వెంకన్న, సురేష్, శ్రీనివాస్, పెండెం రాజు మొదలగు వారు పాల్గొన్నారు.




## నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## అయ్యప్ప స్వామి దేవాలయంలో మహా అన్నదానం

*నర్సంపేట, నవంబర్ 25, ప్రభాతవార్త*

నర్సంపేట పట్టణంలో సోమవారం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్ సేవరత్న అవార్డు గ్రహీత కీర్తిశేషులు శింగిరికొండ రామాంజనేయులు గుప్తా ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు కమిటీ బృందం కార్యనిర్వహణలో మహా అన్నదానంలో దాతలుగా వచ్చిన అజ్మీర స్పందన కార్తీక్ వివాహ దినోత్సవ సందర్భంగా సబ్ రిజిస్ట్రర్ ఖమ్మం అక్కపెల్లి రమాదేవి సాంబయ్య శ్రావణన బ్రుక్కు, మాలోతు విజయ వెంకటేశ్వర్లు, బస్వ సాయి సందీప్, బానోతు శ్రీలత వెంకన్న దంపతుల కుమారుడు గౌతమ్ జన్మదిన వేడుక యాప చెట్టు తండా ఆలయంలో అర్చకులు తివారి పూజా విధానంలో అధ్యక్షులు చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి స్వామివారి అభిషేకంలో పాత్రులు అయి పూజలు నిర్వహించగా స్వామివారి నైవేద్యం దాతలు శిరస్సుపై ధరించి శరుణు ఘోషతో పడిమెట్లపై జ్యోతులు వెలిగిస్తూ మాలదార స్వాములకు నైవేద్యం సమర్పించగా అన్నదాత సుఖీభవతో భక్తులు ఆలయంలో మహాఅన్నదానం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్, కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, మాదారపు చంద్రశేఖర్, శ్రీరాం ఈశ్వరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, పిన్నా రామనాథం, బండారుపల్లి చెంచారావు, ఆకుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## హామీలను అమలు చేయక ప్రభుత్వం నిర్లక్ష్యం

**-జిల్లా అధ్యక్షులు రజినీకాంత్**

*చెన్నారావుపేట, నవంబర్ 25, ప్రభాతవార్త*



ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయక నిర్లక్ష్య దోరణి అవలంభిస్తుందని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్ అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు ఈ నెల 27-28 తేదిలలో కరీంనగర్ నుండి వేములవాడ పాదయాత్ర పోస్టర్‌ను చెన్నారావుపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు లింగమూర్తి అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పాదయాత్రకు తెలంగాణ మలిదశ ఉద్యమకారులందరు తప్పక హాజరు కావాలని కోరారు. కవులు, కళాకారులు, రాష్ట్ర కో కన్వీనర్ శ్రీనివాస్, ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగాని రాజీరు, జిల్లా మీడియా అధికార ప్రతినిధి నర్మెట యాదగిరి, నర్సంపేట మండల అధ్యక్షులు మురళీధర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మాదాసి శ్రీనివాస్, పట్టణ గోనెల కరుణాకర్, మండల కార్యదర్శి శీలం రాజు, రజిత, తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....:** ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఈ నెల 27, 28వ తేదిలలో కరీంనగర్ నుండి వేములవాడ వరకు ఉద్యమకారుల సంకల్ప మహాపాదయాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు తంగెళ్ల భాస్కర్ అన్నారు. ఉద్యమకారుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి కొయ్యడ కుమార్, కోశాధికారి ఓదెల రవి, కొత్తగట్టు ప్రభాకర్, ఉస్మాన్‌బాష, మహ్మద్ సన్నెసాహెబ్, గుండెల కుమారస్వామి, సామల దేవేందర్ తదితరులు ఉన్నారు.

## రైతులకు గిట్టుబాటు ధర చెల్లించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి**

*నెక్కొండ, నవంబర్ 25, ప్రభాతవార్త*

రైతులకు గిట్టుబాటు ధర చెల్లించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి అన్నారు. నాగారం గ్రామంలోని ఐకేపికి చెందిన ఝాన్సీ గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆన మాట్లాడుతూ రైతులు తాము ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర రావాల్సిన అవసరం ఉందని, అందుకే తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు క్వింటాకు 2320 రూపాయలు గిట్టుబాటు ధరను చెల్లిస్తోందని



దీంతో పాటు ఒక క్వింటాకు 500 రైసపాయల బోనస్‌ను ఇస్తుందన్నారు. రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని స్థానిక ఐకేపి మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేయబడిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకోవాలని, అలాగే ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్‌ను పొందాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుందని, అందుకే రాష్ట్రంలోని రైతులందరికీ రెండు లక్షల లోపు ఉన్న రుణాలను ప్రభుత్వం మాఫీ చేసిందని, రైతులందరు అర్థం చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నెక్కొండ ఏపీఎం శ్రీనివాస్, సిసి వెంకట్, వీవోఏలు సమ్మెట శ్రీనివాస్, సమ్మెట కవిత, వీవో అధ్యక్షురాళ్లు తెప్ప కోమల, దాసరి పద్మ, నాగారం గ్రామ అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్, మార్కెట్ డైరెక్టర్లు జమ్ముల సోమయ్య, బొమ్మెరబోయిన రమేష్, నెక్కొండ మాజీ ఎంపిటిసి ఈదునూరి ప్రభాకర్, సొసైటి డైరెక్టర్ జంగిలి లక్ష్మి, రాములు, మాజీ వార్డె మెంబర్ నాంపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి రాయపురం లక్ష్మీభాస్కర్, తూము బిక్షం, వెంకన్న, ఎల్లయ్య, తాళ్లపల్లి వెంకన్న, తాళ్లపల్లి సాంబయ్య, తాళ్లపెల్లి సమ్మయ్య, లక్ష్మయ్య, సింగం శ్రీనివాస్, రామడుగు శ్రీను, దాసరి లక్ష్మీనారాయణ, కేతిరెడ్డి సంపత్‌రెడ్డి, బుర్ర నరసింహారెడ్డి, ఉంద్రాతి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

*దుగ్గొండి, నవంబర్ 25, ప్రభాతవార్త*



గ్రామీల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని ఎంపిడివో డా. అరుందతి అన్నారు. మండలంలోని చలపర్తి, జీడీకల్, రేకంపల్లి, రేబల్లె, గ్రామాల్లో పాఠశాలను అంగన్వాడీ కేంద్రాలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థుల రిజిస్టర్‌ను పరిశీలించారు. అంగన్వాడీ సెంటర్లను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందేవిధంగా చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్న పిల్లలు వచ్చే విధంగా చేయాలన్నారు. పలు అంశాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు.

## నేటి నుండి గీతాంజలి పాఠశాలలో వైద్య విజ్ఞానిక ప్రదర్శన

*నర్సంపేట, నవంబర్ 25, ప్రభాతవార్త*

ఈ నెల 26 నుండి 28 వరకు నర్సంపేట శివాని పబ్లిక్ స్కూల్‌లో జిల్లా స్థాయి వైద్య, విజ్ఞానిక ప్రదర్శన నిర్వహించనున్నట్లు డీఈవో మామిడి జ్ఞానేశ్వర్, జిల్లా సైన్స్ అధికారి డా. కట్ల శ్రీనివాస్ ఒక ప్రకటణ ద్వారా తెలిపారు. వరంగల్ జిల్లా స్థాయి వైద్య, వైజ్ఞానిక ప్రదర్శన ఈ నెల 26వ తేది ఉదయం 10 గంటలకు ప్రారంభమవనున్నట్లు, సైన్స్ ఫెయిర్ కోసం సర్వం సన్నద్ధం చేశామని, ఏర్పాట్ల కోసం 17 వివిధ రకాల కమిటీలను నియమించామని తెలిపారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధ్యక్షతన జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్రమంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండ సురేఖ, దనసరి అనసూయ, సీతక్క, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య హాజరవుతారన్నారు. అతిథిగా శాసనమండలి డిప్యూటి చైర్మన్ బండా ప్రకాష్ తెలంగాణ ప్రభుత్వ విప్, శాసనసభ్యులు డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ పాల్గొననున్నారన్నారు. ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాంనాయక్, వరంగల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ కడియం కావ్య. ఎంఎల్సీలు బసవరాజు సారయ్య, అలుగుబెల్లి నర్సిరెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, తీన్మార్ మల్లన్న, శాసనసభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి, కేఆర్‌నాగరాజు, మామిడాల యశస్విని‌రెడ్డి, తెలంగాణ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పాల్గొంటారన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్యశారద, అడిషనల్ కలెక్టర్ ఎం. విజయలక్ష్మి, పాఠశాల విద్యా ప్రాంతీయ సంచాలకులు కే. సత్యనారాయణరెడ్డి పాల్గొంటారని డీఈవో, డిఎస్‌వోలు తెలిపారు.



# సర్వే డేటా నమోదును పకడ్బందీగా నమోదు చేయాలి

-జయశంకర్ భూపాలపల్లి

**జిల్లా ప్రత్యేకాధికారి వినయ్ కృష్ణారెడ్డి**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ మరియు కుల గణన సర్వే డేటా నమోదులో ఎలాంటి పొరపాటుకు తావు లేకుండా పకడ్బందీగా నమోదు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రత్యేకాధికారి వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం జిల్లాకేంద్రంలోని డిగ్రీ కళాశాలల్లో జరుగుతున్న డేటా ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..డేటా భద్రతను పాటించాలని, ఏదేని సమాచారం బయటికి వెళ్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సూపర్‌వైజర్లు పటిష్ట పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నమోదులు చేయాలని సూచించారు. నమోదులు తదుపరి ఎంపిడిఓ కార్యాలయాల్లో భద్రపరచాలని తెలిపారు. సమాచారం బయటకు పోకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. డేటా ఎంట్రీలో భద్రతా పాస్‌వర్డ్‌లను ఉపయోగించడం చాలా ముఖ్యమైన అంశమని ఆయన పేర్కొన్నారు. డేటా ఎంట్రీలు,ఆ న్లైన్ సమయంలో సాఫ్ట్‌వేర్ భద్రత చాలా ముఖ్యమని తెలిపారు. ప్రతీ కాలాన్ని సూక్ష్మ పరిశీలన చేస్తూ నమోదు చేయాలని అన్నారు. సూపర్ వైజర్లు, నోడల్ అధికారులు తరచుగా తనిఖీలు చేస్తూ ప్రక్రియ పారదర్శకంగా జరిగే విధంగా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఇవన్నీ పాటించడం ద్వారా డేటా భద్రతతో పాటు, నమోదు ప్రక్రియలో నాణ్యత ఉంటుందని అన్నారు. నమోదు ప్రక్రియలో కాలాలను పరిశీలించి రోజుకు ఎన్ని ఫారాలు నమోదు చేస్తున్నారని డేటా ఎంట్రీ ఆపరేటర్లను అడిగి తెలుసుకున్నారు. ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్ల పేర్లు, ఫోన్ నెంబర్లు కూడా నమోదు చేయాలని సూచించారు. తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపిడిఓ ఇక్బాల పాల్గొన్నారు.

# ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఎఫ్ఏక్యూ ధాన్యం కొనుగోలు చేయాలి

-రైతులకు డబ్బులు చెల్లింపు కోసం
ట్యాబ్ ఎంట్రీలు పూర్తి చేయాలి

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా
ప్రత్యేకాధికారి వినయ్ కృష్ణారెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఎఫ్ఏక్యూ ధాన్యం కొనుగోలు చేయాలని, రైతులకు డబ్బులు చెల్లింపు కోసం వెంటనే ట్యాబ్ ఎంట్రీలు పూర్తి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రత్యేకాధికారి వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం ప్రత్యేకాధికారి వినయ్ కృష్ణారెడ్డి జిల్లాలోని గణపురం మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈసందర్భనలో ప్రత్యేకాధికారి మాట్లాడుతూ..అధికారులు రైతులకు ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటించడం, నిర్దేశిత ప్రమాణాలను పాటించడం మరియు చెల్లింపుల్లో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. 17శాతం తేమ వచ్చిన ధాన్యం కొనుగోలులో ఎలాంటి జాప్యం చేయొద్దని కొనుగోలు కేంద్రాల ఇంచార్జులను ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడితే కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్‌లే బాధ్యత అని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం టాగ్ చేసిన మిల్లులకు పంపాలని, ధాన్యం రవాణా సమాచారం మిల్లర్లకు ఇవ్వాలని, తద్వారా హమాలీలను మిల్లర్లు సిద్ధంగా ఉంచడానికి, అలాగే దిగుమతులు జాప్యం కాకుండా చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు ధాన్యంతో పాటు బ్యాంక్ పాసుబుక్, పట్టాదారు పాసుబుక్, ఏఈఓ ధృవీకరణ, ఆధార్‌కార్డు జిరాక్స్ తేవాలని సూచించారు. ధాన్యం రావడం ప్రారంభమైందని అన్ని జాగ్రత్తలతో తగు ఏర్పాట్లతో కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్‌లు సిద్ధంగా ఉండాలని తెలిపారు. సన్న, దొడ్డు రకం ధాన్యం బస్తాలు గుర్తు పట్టేందుకు వీలుగా ఎరుపు, ఆకుపచ్చ రంగులతో గుర్తులు వేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, డిఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్, పిఏసిఎస్ ఛైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, వైస్ ఛైర్మన్ సిరిగినేని బాబురావు, డైరెక్టర్ పూజారి రాజేందర్, సిఈఓ పుట్ట సురేష్, రైతులు జూనూతుల రవీందర్ రెడ్డి, వైనాల వెంకటేశ్వర్లు, ఆలూరి మొగిలి, దుర్గం రవి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలి

-భూపాలపల్లి ఎమ్మెల్యే
గండ్ర సత్యనారాయణ రావు

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి మైనింగ్, భూగర్భజలశాఖ, రెవెన్యూ, పంచాయతీ, పోలీస్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టాలని తెలిపారు. జిల్లాలోని వాగుల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలను సీజ్ చేయాలని ఆదేశించారు. గ్రామాలలో ఇంటి నిర్మాణాల ఇంటి నిర్మాణాల కోసం ఇసుక అవసరమైతే స్థానిక పంచాయతీ సెక్రటరీల ద్వారా రసీదు పొంది ఇసుక తరలించాలని తెలిపారు. ప్రతి రోజు ఉదయం 6గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు మాత్రమే ఇసుక రవాణాకు అనుమతి ఉంటుంది, నిర్దేశించిన సమయం తదుపరి రవాణా చేస్తే వాహనాలు సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు ఇసుక అనుమతులపై రిజిష్టర్ మెయింటెయిన్ చేయాలని పేర్కొన్నారు. పోలీసు, రెవెన్యూ, మైనింగ్ తదితర శాఖల అధికారులు తనిఖీలు చేపట్టి అనుమతులు లేని వాహనాలను అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. డిపిఓ నారాయణ రావు, మైనింగ్ ఏడి జయరాజ్, భూగర్భజలాల శాఖ ఏడి శ్రీనివాస రావు, ఆర్డీఓ మంగిలాల్, డిఎస్పీ సంపత్ రావు, తహశీల్దార్లు, సిఐలు పాల్గొన్నారు.

# ధర్మసమాజ్ డిమాండ్లకు ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు

భూపాలపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త

విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు5 డిమాండ్ల సాధనకై, ఒక రోజు ధర్నా కార్యక్రమం భూపాలపల్లి జిల్లా అంబేద్కర్ సెంటర్ లో సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కొత్తూరి రవీందర్ మహారాజ్ నేతృత్వంలో జరిగిన ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ టీఎస్ భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్ మాదిగ మాట్లాడుతూ డాక్టర్ విశారధన్ మహారాజ్ గారు ఇచ్చిన పిలుపును తెలంగాణ దళిత బహుజన సమాజం తరుపున పూర్తిగా ఆహ్వానిస్తున్నామని తెలియజేసారు. సామాన్యుడికి ఏదైతే మౌలికంగా ప్రభుత్వం నుండి రావలసిన కనీస వసతులు కూడా అందించకుండ ప్రభుత్వం సామాన్య ప్రజానీకానికి తీవ్ర అన్యాయం చేస్తుందని విమర్శించారు. ఎమ్మార్పీఎస్ టీఎస్ సీనియర్ నాయకులు పొట్ల పోచన్న మాదిగ, రమేష్ మాదిగ, శ్రీకాంత్ సంతోష్ పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త



జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

# యాదవ సంఘం మండల అధ్యక్షునిగా మాదం కొమురయ్య

టేకుమట్ల, నవంబర్ 25, ప్రభాతవార్త



టేకుమట్ల మండల యాదవ సంఘం మండల అధ్యక్షులుగా మాదం కొమురయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు యాదవ సంఘం మాజీ మండల అధ్యక్షుడు పోతనవేని ఐలయ్య యాదవ్ తెలిపారు. టేకుమట్ల మండల కేంద్రంలో సోమవారం యాదవ సంఘం మాజీ మండల అధ్యక్షులు పోతన వేణి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి టేకుమట్ల మండలంలోని అన్ని గ్రామాల యాదవ సంఘం నాయకులు హాజరై టేకుమట్ల మండల నూతన యాదవ సంఘం మండల అధ్యక్షునిగా మాదం కొమురయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఉపాధ్యక్షులుగా తోడేటి కుమార్ యాదవ్, దాసరి కుమార్ స్వామి యాదవ్, ప్రధాన కార్యదర్శిగా కుర్రే మల్లయ్య యాదవ్ అమ్ముల కుమార్ యాదవ్, కార్యదర్శులుగా ముద్దుల కుమార్ యాదవ్ బూర్గుల లక్ష్మయ్య యాదవ్ కోశాధికారిగా ఎడ్ల రమేష్ యాదవ్ సంయుక్త కార్యదర్శిగా ఆరెపల్లి తిరుపతి యాదవ్ ముఖ్యసలహాదారులుగా బండారి శిరాలు యాదవ్, నువ్వు నేటి రాజు యాదవ్, కార్యవర్గ సభ్యులుగా పాక చేరాలు, నానవేని కిరణ్, గాజు కుమార్ మూడెత్తులు సదయ్య, గజ్జి రమేష్ బండి సాంబమూర్తి బండి రమేష్ చిన్నల మల్లయ్య, నేతుల ఐలయ్య ఈరవేణి కుమార్‌స్వామి ఏకగ్రీవంగా ఎన్నికయారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన యాదవ సంఘం మండల అధ్యక్షులు మాదం కొమురయ్య మాట్లాడుతూ యాదవ సంఘం సమస్యల పట్ల నిరంతరముగా మనస్ఫూర్తితో పని చేసేస్తానని అన్నారు. నా ఎన్నికకు సహకరించిన అన్ని గ్రామాల యాదవ సంఘం నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పాము కాటుతో బాలుడు మృతి

కాటారం, నవంబర్ 25, ప్రభాతవార్త



ఒంగోలుకు చెందిన ఉప్పలపాటి సత్యనారాయణ కుమారుడు అగు వేదాన్ష్ కార్తికేయ(4) అనే బాలుడు తన అమ్మమ్మ అయిన కల్లగుంట్ల లక్ష్మీ ఇంటి వద్ద గారెపల్లిలో గురువారం సాయంత్రం సుమారు 5:30గంటల ప్రాంతంలో ఇంటిముందు బాలుడు కార్తీకేయ ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు ఏదో గుర్తు తెలియని విషసర్పం(పాము) కాటు వేసింది. దీంతో బాలుడు అస్వస్థకు గురి కాగా వెంటనే చికిత్స కోసం వరంగల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ కార్తీకేయ సోమవారం తెల్లవారు జామున 2గంటల ప్రాంతంలో ఎంజిఎం ఆసుపత్రిలో మృతి చెందినట్లు తెలిపారు. ఈమేరకు బాలుడు తండ్రి ఉప్పలపాటి సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కాటారం ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

-ట్రాక్టర్ డ్రైవర్, ఓనర్‌పై కేసు నమోదు

కాటారం, నవంబర్ 25, ప్రభాతవార్త



విలాసాగర్ మానేరు నుండి కాటారం మండలకేంద్రానికి రాత్రి సమయంలో ఇసుక రవాణా చేస్తున్నారనే సమాచారంతో పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ చేస్తూ గంగారం మూలమలుపు వద్దకు చేరుకునే సరికి ఇసుక లోడ్‌తో వస్తు పోలీస్ పార్టీకి ఎదురుగా రాగా దానిని నిలువరించి ట్రాక్టర్ డ్రైవర్‌ను విచారించినట్లు తెలిపారు. డ్రైవర్ పేరు తైనేని శ్రీధర్ అని కాటారం మండలం మద్దులపల్లికి చెందినట్లు తెలిపాడని అన్నారు. ట్రాక్టర్ ఓనర్ బోడ శ్రీనుతో మానేరు నది నుంచి రాత్రి సమయంలో ట్రాక్టర్ ద్వారా తీసుకు రాగా, వెంటనే ట్రాక్టర్‌ను ఇసుకతో పాటుగా సీజ్ చేసి డ్రైవర్, ఓనర్‌పై కేసు నమోదు చేసినట్లు కాటారం ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

# 28న ప్రజాపాలన విజయోత్సవ వేడుకలు

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



మహబూబాబాద్,నవంబర్25,(ప్రభాతవార్త): రాష్ట్ర ప్రభుత్వ ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న నేపథ్యంలో ఈ నెల 28నుండి జిల్లాలో ప్రజాపాలన విజయోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 28న రాష్ట్రం నుండి జయజయహే ప్రజా పాలన అనే కళాబృందం ప్రొఫెసర్ అలేఖ్య పంజాల, చైర్‌పర్సన్ సంగీత నాటక అకాడమీ సారథ్యంలో జిల్లాకు విచ్చేసి వివిధ కళా రూపాలలో ప్రభుత్వ కార్యక్రమాలు, గత సంవత్సరకాలంలో సాధించిన విజయాలను తెలుపుతూ కళా ప్రదర్శనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అధనపు ఎస్పి చెన్నయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మధుసూదన్‌రాజు, సిపిఓ సుబ్బారావు, డిపిఆర్‌వో రాజేంద్రప్రసాద్, సివిల్ సప్లై అధికారి ప్రేమ్‌కుమార్, సివిల్ సప్లై డియం కృష్ణవేణి, డియంహెచ్‌వో మురళీధర్, డిఈవో రవీందర్‌రెడ్డి, ఇంటర్మీడియెట్ అధికారి మధు, మున్సిపల్ డిఈ ఉపేందర్, తహశీల్దారు భగవాన్‌రెడ్డి, మోయినుద్దీన్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా అడహక్ కమిటీ ఎన్నిక

మహబూబాబాద్ టౌన్,నవంబర్25,(ప్రభాతవార్త):



వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా మహబూబాబాద్ జిల్లా అడహక్ కమిటీని సోమవారం స్థానిక విశ్రాంతి ఉద్యోగుల భవనంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అనిల్ దేశాయ్ అధ్యక్షతన ఎన్నుకున్నారు. జిల్లా డబ్ల్యూజెఐ సంఘం కన్వీనర్‌గా నాయిని ఇంద్రారెడ్డి, కో కన్వీనర్‌గా ఆకుల రమేష్, సభ్యులుగా మధు, సుమన్‌రెడ్డి, అంబల్ కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ సంఘం బలోపేతానికి తమవంతు కృషిచేస్తామన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో సంఘం కమిటీలు ఏర్పాటు చేసి జర్నలిస్టుల సమస్యల పరిష్కారినికి తొడ్పాటు అందిస్తామన్నారు. మా ఎన్నికకు సహకరించిన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాండూరు కరుణాకర్, రాష్ట్ర నాయకత్వానికి, సంఘం జర్నలిస్టులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ జర్నలిస్టు అయోద్య రామయ్యకు రాష్ట్ర కమిటీలో ప్రాతినిధ్యం ఇచ్చే విధంగా చూస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అయోద్య రామయ్య, కిషోర్‌కుమార్, శివరామకృష్ణ, శ్రీను, ప్రకాష్‌రెడ్డి, కపిల్, కొమురెల్లి, శ్రీనివాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

కురవి,నవంబర్25,(ప్రభాతవార్త): కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామని రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, కార్మిక సంఘం నాయకులు నల్లపు సుధాకర్, పొతిగంటి మల్లయ్య, పాపయ్య, కడియం సత్యంలు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయం నుండి తహశీల్దారు కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి ఆర్.ఐకి సంబందిత వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని పంటల ఉత్పత్తి ఖర్చులకు 50శాతం కలిపి మద్దతు ధరను ప్రకటించాలని, చట్టబద్ధత కొనుగోలు హామిని ఇవ్వాలన్నారు. గ్రామీన ఉపాధిహామి పథకం కింది 200రోజుల పనిదినాలు కల్పించాలని అన్నారు. పెరిగిన నిత్యవసర సరుకుల ధరలను తగ్గించాలన్నారు. అదేవిధంగా దళితులు, మహిళలు, చిన్నపిల్లలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మలేడి కోటయ్య, శ్రీనివాస్, కృష్ణయ్య, కిషన్, జ్యోతిబసు, వెంకన్న, వెంకన్న, మల్లయ్య, వీరన్న, మల్లయ్య, ఉపేంద్రచారి, వెంకన్న, అఖిల, నాగమల్లయ్య, భాస్కర, అనిత తదితరులు పాల్గొన్నారు.



# కుష్టు వ్యాదిగ్రస్థులను గుర్తించాలి

## -డియంహెచ్‌వో మురళీధర్

మహబూబాబాద్,నవంబర్25,(ప్రభాతవార్త):



ఇంటింటి సర్వే ద్వారా కుష్టు వ్యాదిగ్రస్థులను ముందుగానే గుర్తించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్ అన్నారు. కుష్టువ్యాది కేసుల గుర్తింపు పక్షోత్సవాల నిర్వహణలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కుష్టువ్యాదిగ్రస్థులను గుర్తించి చికిత్స అందించడం ద్వారా అంగవైకల్యాన్ని గుర్తించవచ్చన్నారు. డిసెంబర్ 2నుండి 15వరకు నిర్వహించే కుష్టువ్యాది కేసుల గుర్తింపు కార్యక్రమంలో ఆశాకార్యకర్తలు క్షేత్రస్థాయిలో సందర్శించి వారిని నిర్ధారించాలని కేసును గుర్తిస్తే పూర్తికాలం చికిత్స తీసుకునేటట్లు చూడాలన్నారు. అదేవిధంగా 12వారాలలోపు గర్భిణీ స్త్రీలను నమోదు చేయాలని, ప్రసవ అనంతరం ఆశా కార్యకర్తలతో పాటు గృహ సందర్శన చేసి పాల్‌అప్ చేయాలని, స్త్రీలకు సంబందించి రుగ్మతలు ఏమైనా ఉంటే జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేయాలన్నారు. ఉపవైద్యాధికారి డాక్టర్ ప్రమీల, ప్రోగ్రాం అధికారులు సారంగం, సుదీర్‌రెడ్డి, డాక్టర్ నాగేశ్వర్‌రావు, విజయ్, లక్ష్మినారాయణ, ప్రసాద్, వాల్య, వనాకర్, రాజు, గీత, పురుషోత్తం, శారద, సబ్‌యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, ఇంచార్జ్ డిపిహెచ్‌ఎన్‌వో మంగమ్మ, నోడల్ సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలను రాతపరీక్ష లేకుండా రెగ్యులర్ చేయాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్,నవంబర్25,(ప్రభాతవార్త):



వైద్య ఆరోగ్యశాఖలో 2000సంవత్సరం నుండి నేటి వరకు కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్‌ఎంలను రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేయాలని టిఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ కోరారు. సోమవారం సంబందిత వినతిపత్రాన్ని డియంహెచ్‌వోకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేసి కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. దశాబ్దాల కాలంగా ఇచ్చిన హామిలు అమలు కావడం లేదని అన్నారు. డిసెంబర్ 29న రాత పరీక్ష ఉంటుందనడంతో ఏఎన్‌ఎంలు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ప్రభుత్వం వెంటనే త్రిసభ్య కమిటీని ఏఎన్‌ఎంలతో సమావేశపరిచి వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలన్నారు. కొప్పు ప్రసాద్, కుంట ఉపేందర్, రామకృష్ణ, పురుషోత్తం, జిల్లా మెడికల్ ఫామ్ అధ్యక్షురాలు కావేటి మంగమ్మ, కెవి రాజు, ఏఎన్‌ఎంల సంఘం అధ్యక్షురాలు జ్యోతి, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ వ్యాయామ ఉపాధ్యాయ దినోత్సవం

మహబూబాబాద్ రూరల్,నవంబర్25,(ప్రభాతవార్త):



జాతీయ వ్యాయామ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని రెడ్యాల బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సక్రు ఆధ్వర్యంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు మోహన్‌నాయక్, ఇస్మాయిల్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుల పాత్ర చాలా గొప్పదన్నారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయస్థాయి క్రీడల్లో రాణిస్తున్నారని అది వ్యాయామ ఉపాధ్యాయుల చలువే అని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయబృందం వెంకన్న, సుదర్శన్, రాజు, సంధ్యారాణి, శ్రీనివాస్, సైదులు, వెంకట్రాం, అరుణ్‌కుమార్, హన్మంతు, రాజు, పూల్య, అంజయ్య, రమేష్, విజయ్, ఏఎన్‌ఎం పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల దాతృత్వం అభినందనీయం

కురవి,నవంబర్25,(ప్రభాతవార్త):



మండలంలోని బలపాల పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి విరాళాలు అందించడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు చూపిన దాతృత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. పాఠశాల పిల్లల కోసం ప్లే మెటీరియల్ కూడా అందించడం సంతోషకరం అన్నారు. ఇకముందు ఇలాగే సహాయ సహకారాలు అందించాలన్నారు. ఉపాధ్యాయులందరు ఎఫ్‌ఎల్‌ఎన్ శిక్షణ తీసుకున్నారని విద్యార్థులలో తెలుగు, ఇంగ్లీష్, గణితంలోని సామర్థ్యాలు పెంపొందించే విధంగా కృషిచేస్తారని ఇది కేవలం ప్రభుత్వ పాఠశాలలోనే సాధ్యమన్నారు. ప్రధానోపాధ్యాయురాలు తెలుకుంట్ల సునిత మాట్లాడుతూ నిర్వీర్యం అవుతున్న ప్రభుత్వ పాఠశాలలను ఉన్నతీకరించడానికి మా అభ్యర్థన మేరకు డాక్టర్ కేశవరావు చూపిన చొరవతో 30మంది దాతలతో రూ.3.30లక్షల విరాళాలు సేకరించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా వారికి పాఠశాల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ జానయ్య, జెడ్పిహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు నర్సింహారెడ్డి, ఉమారాణి, పద్మ, ఉప్పలయ్య, వీరస్వామి, మమత, జ్యోతి, రామారావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ అర్చకులకు దూపదీప నైవేద్యం మంజూరు చేయాలి

మరిపెడ,నవంబర్25,(ప్రభాతవార్త):



గ్రామాలతో పాటు వివిధ గిరిజన తండాలలో దూపదీప నైవేద్య అర్చకులకు గౌరవ వేతనం కల్పించాలని మూల మగ్రితండ గ్రామపంచాయతీ కాంగ్రెస్ నాయకులు తేజావత్ భరత్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం అర్చకుల ఆధ్వర్యంలో డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా బుడియాబాపు, ముత్యాలమ్మ ఆలయాల్లో పూజలు నిర్వహిస్తూ భక్తులకు సేవలు అందిస్తున్న అర్చకులకు దూపదీప నైవేద్యం కింద వేతనం మంజూరు చేయాలన్నారు. రాములు, నాగు, నాయకులు ఉన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల కరపత్రాల అవిష్కరణ

నెల్లికుదురు,నవంబర్ 25, ప్రభాతవార్త



భవననిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలో సిఐటియు మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులతోపాటు పలువురు సిఐటియు నాయకులతో కలిసి కరపత్రాలను సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...భవన కార్మికులకు సంక్షేమపథకాలను ఇన్సు రెన్సు కంపెనీలకు ఇవ్వొద్దని, ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు చేసి కార్మికులకు అందించాలన్నారు.కార్మికుల ప్రమాధ మరణానికి రూ.10లక్షలు,సహజ మరణానికి రూ.5లక్షలు, దహణ సంస్కారాల ఖర్చు,ప్రసూతి ఖర్చు,వివాహా కానుకలను లక్షకు పెంచాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పెరుమాండ్ల బాబుగౌడ్,తోట యాకయ్య, ఇసంపల్లి ఐలేష్,కనుకం వెంకన్న,కారం రవి, ఐలయ్య, శ్రీను,సురేష్,సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐలయ్య 41వ వర్ధంతి

ఇనుగుర్తి,నవంబర్ 25, ప్రభాతవార్త



మండల కేంద్రంలో కి.శే గండు ఐలయ్య 41వ వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు.వర్ధంతిలో బాగంగా చిన్న భస్టాండ్‌లోని ఐలయ్య విగ్రహానికి పిఏసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్న పూలమాలలు వేసి ఘననివాళ్ళుర్పించారు.ఈ సందర్భంగా గండు ఐలయ్య ఇనుగుర్తి గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు. బేతుమల్ల చంద్రయ్య,గుండు నాగయ్య,మోటమర్రి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## మహాధర్నాకు బిఆర్ఎస్ శ్రేణులు

చిన్నగూడూరు,నవంబర్25,ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ మంత్రి కేటీఆర్ లగచర్ల ఘటనకు వ్యతిరేకంగా, గిరిజనులకు మద్ధతుగా మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో తలపెట్టిన మహాధర్నాకు బిఆర్ఎస్ శ్రేణులు కదలివెళ్లారు. డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, మాజీ ఎంపి మాలోతు కవిత ఆదేశాల మేరకు మండలంలోని మేఘ్యతండా నుండి చిన్నగూడూరు సోషల్‌మీడియా అధ్యక్షుడు బాదావత్ సురేష్ ఆధ్వర్యంలో 50మందికి పైగా బిఆర్ఎస్ శ్రేణులు కదలి వెళ్లారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ గిరిజనులపై దాడి చేసిన ఏ ప్రభుత్వం నిలబడలేదని, భవిష్యత్తులో నిలబడబోదని అన్నారు. లగచర్ల ఘటనలో అరెస్ట్ చేసిన గిరిజనులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట చిరంజీవి, భాస్కర్, వీరన్న, కృష్ణారెడ్డి, రఘు, శ్రీకాంత్, బద్రు, బిక్కు, లాల్‌సింగ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నర్సింహులపేట,నవంబర్ 25, ప్రభాతవార్త

రైతుల సంక్షేమమే కాంగ్రేస్ ప్రభుత్వ ధ్యేయమని పిఏసిఎస్ చైర్మెన్ రాముగౌడ్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభత్వ విఫ్ డా.రామచంద్రనాయక్ నూతన సొసైటీ భవనాన్ని ప్రారంభించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి కాంగ్రేస్ పార్టీశ్రేణులు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

నర్సింహులపేట,నవంబర్ 25, ప్రభాతవార్త



ఎన్నికలప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రేస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు బండి రమేష్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలో కేటిఆర్ తలపెట్టిన మహధర్నాకు మండలం నుండి బారీగా తరలివెళ్ళారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని,లేని పక్షంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్ పార్టీ ఉద్యమిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ దేవస్ధానం చైర్మెన్ బొల్లం రమేష్,అంకం రామకృష్ణ,కొంపల్లి నరేష్,ఖాజమీయ,గండి సతీష్,కర్ల నాగన్న,కిరణ్,రాము పాల్గొన్నారు.

## అధికారంలో ఉన్నప్పుడు ప్రజాసమస్యలు గుర్తుకురావా ?

నర్సింహులపేట,నవంబర్ 25, ప్రభాతవార్త

గత 10సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు చేయలేని పనులను అధికారం కొల్పోయాక ప్రజలు గుర్తుకొస్తున్నారా అని కాంగ్రేస్ పార్టీ మండల అద్యక్షులు జినుకల రమేష్ మండిపడ్డారు.సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రాష్ట్రబిఆర్ఎస్ వర్కింగ్ అధ్యక్షులు కేటిఆర్ కాంగ్రేస్‌ను బదునాం చేయడం కోసమే ఈలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారని ఎద్దెవ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు లింగారెడ్డి,యూత్ నాయకులు చిర్ర సతీష్,సొసైటీ సభ్యులు రజినీకాంత్,బిసి సెల్ నాయకులు గుండ వెంకన్న,కాంగ్రేస్ పార్టీ నాయకులు కాస యాదయ్య,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు జీవనోపాధికి ప్రభుత్వం కృషి

ఇనుగుర్తి,నవంబర్ 25, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మత్స్యకారుల జీవనోపాధికి కృషి చేస్తుందని ఎంపిడిఓ క్రాంతి అన్నారు. 2024... 25సంవత్సరానికిగాను ఉచిత చేపపిల్లల పంపిణీలో బాగంగా మండల కేంద్రంతోపాటు కోమటిపల్లి గ్రామాల్లో మత్స్యకారులతో కలిసి పాల్గొని ఏడు చెరువుల్లో 24లక్షల9వేల చేపపిల్లలను నీటిలో వదిలారు. ఈ కార్యక్రమంలో జిల్లా చీఫ్ ప్రమోటర్ రమేష్,మత్స్యశాఖ అధికారి వేణు,కార్యదర్శి లక్ష్మీకాంత్,మండల అధ్యక్షులు మల్లం యాకయ్య,సొసైటీ అధ్యక్షులు మాలి ముత్తయ్య, సంఘం అధ్యక్షులు లింగాల వీరయ్య,గుండ్రపల్లి వీరయ్య,సొప్పరి శంకరయ్య మత్స్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి

ఇనుగుర్తి,నవంబర్ 25, ప్రభాతవార్త

కార్మికులకు సంక్షేమబోర్డును ఏర్పాటు చేయాలని ఏఐసిఐటియు జిల్లా అధ్యక్షులు కంచన వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రానికి చెందిన వివిధ మిల్లులకు చెందిన కార్మికులు,ట్రాన్సు ఫోర్టు కార్మికులు ఏఐసిఐటియులో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పాలకులు కార్మిక వర్గప్రయోజనాలు విస్మరించారని,వారి సంక్షేమం కోసం బోర్డును ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉండగా,పాలకులు పట్టించుకోక పోవడంలో అతంర్యమేమిటని ప్రశ్నించారు? పోరాటాల ద్వారనైనా సాధించుకోవడానికి కార్మికులు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ముసుగు వెంకన్న,సోమయ్య,మంగు,రాములు,ఏకాంబ్రం,బుచ్చయ్య,సూరయ్య,జంపయ్య,రాములు,రాజు తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త



## ఎన్ఐటి రూర్కెలా నుండి డాక్టరేట్ పట్టా పొందిన నర్సంపేట వాసి

నర్సంపేట, నవంబర్ 25, ప్రభాతవార్త



వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన మర్కాల కార్తీక్ రెడ్డి పీహెచ్డి డిగ్రీలో భాగంగా ఎన్ఐటీ రూర్కెలా ఈఈఈ విభాగానికి చెందిన ప్రొఫెసర్ వెంకటరమణ నాయక్ మరియు ప్రొఫెసర్ అనూప్ కుమార్ పాండా పర్యవేక్షణలో సోలార్ ఎనర్జిని గ్రిడ్‌కి అనుసంధానం చేస్తూ విద్యుత్ యొక్క నాణ్యతను పెంచే విధంగా మల్టీఫంక్షనల్ సిస్టంను డెవలప్ చేశారు.ఈ పరిశోధనకు గాను ఎన్ఐటీ రూర్కెలా కార్తీక్ రెడ్డికి పీహెచ్డికి డిగ్రీని ప్రధానం చేసింది,.ఈయన చేసి పరిశోధనా ఫలితాలు వివిధ అంతర్జాతీయ జర్నల్స్‌లో మరియు సదస్సులలో ప్రచురింపబడ్డాయి.ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఐఈఈఈ సంస్థ గత సంవత్సరం సింగపూర్లో నిర్వహించినటువంటి ఫలితాన్ని ప్రదర్శించారు.వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొని ఈ సదస్సులో తన ఫలితమైన మల్టీ ఫంక్షనల్ సోలార్ సిస్టం అడాప్టివ్ కంట్రోల్ స్కీమ్స్ ద్వారా నియంత్రించబడుతూ చాలా సులువుగా సోలార్ ఎనర్జిని గ్రిడ్‌కి అనుసంధానం చేస్తూ విద్యుత్ నాణ్యతలో ఎదురయ్యే వివిధ సమస్యలను అదిరోహిస్తుందని సోలార్ ఎనర్జీ అందుబాటులో లేని సమయంలో కూడా విద్యుత్ నాణ్యతను పెంచడం ఈ సిస్టం యొక్క ప్రత్యేకత అని తెలియజేశారు.ఈయన చిన్నతనంలోనే తన తల్లి మరణించడంతో ప్రాథమిక విద్యను కొమ్మాలలోని ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విద్యను నర్సంపేటలోని తన మేనమామ మరియు అమ్మమ్మ సహకారంతో జడ్పిహెచ్ఎస్ బాలుర హైస్కూల్లో అభ్యసించడం జరిగింది.తన ముందున్న ధ్యేయం పోస్ట్ డాక్టరల్ ఫెలోగా అత్యున్నత పరిశోధన చేయాలని ఈఈఈ విభాగంలో 10 సంవత్సరాలు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేసి ప్రసుత్తం బెంగళూరులోని ప్రెసిడెన్సీ యూనివర్శిటిలో అసిస్టెంట్ ప్రొషెసర్‌గా పని చేస్తున్నారు.పీహెచ్డీ డిగ్రీ పొందిన సందర్భంగా బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నిస్సార్ అహ్మద్ మరియు అధ్యాపక బృందం కార్తీక్ రెడ్డిని అభినందించారు.

## పౌష్టికాహారమే విద్యార్థులకు ఆరోగ్య రక్ష

చెన్నారావుపేట, నవంబర్ 25, ప్రభాతవార్త



నిత్యం అందించే పౌష్టికాహారం విద్యార్థులకు ఆరోగ్య రక్షణగా ఉంటుందని తహసీల్దార్ ఫణికుమార్ అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని ఈర్యతండా, ఖాదర్‌పేట, చెన్నారావుపేట గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు సంక్షేమ గురుకులాలను సోమవారం సందర్శించారు. వంట శాలల్లో ఎలాంటి వసతులు, నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారో తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనంతో ఉపయోగించే ఆహార పదార్థాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు ఆహారం ఆరోగ్యం ముఖ్యమన్నారు. రోజువారి మధ్యాహ్నభోజనం, పోషకాలతో ఉండాలన్నారు. ప్రభుత్వం జారీ చేసిన మెనూ ప్రకారం వారికి భోజనం అందించాలన్నారు. నాసిరకం భోజనం ఇచ్చి వారిని ఇబ్బంది పెట్టవద్దన్నారు. పిల్లల ఆరోగ్యమే తమ భద్రత అన్నారు. దీనిపె ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన కార్మికులు ఏమాత్రం రాజీపడకుండా సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. భోజన నిర్వాహణలో ఎలాంటి సమస్యలు ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ముఖ్యంగా వంట శాలల్లో వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించడం ఎంతో ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ రషీద్ తదితరులు ఉన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

*గూడూరు, నవంబర్ 25, ప్రభాతవార్త*

కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని ఎఐకెఎం రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చిన్నచంద్రన్న, ఏఐకెఎంఎస్ రాష్ట్ర కోషాధికారి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం స్థానిక తహసిల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని పంటలకు ఉత్పత్తి ఖర్చుకు 50 శాతం కలిపి ఇస్తూ చట్టబద్ద కొనుగోలు హామీ ఇవ్వాలని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కాంట్రాక్టు విధానాన్ని నిషేధించాలని, రైతులందరికీ పూర్తిగా పంట రుణాలు మాఫీ చేయాలని, కనీస వేతనంగా నెలకు రూ. 26వేలు, పెన్షన్ రూ.10వేలు అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ నిలిపివేయాలని, రక్షణ, రైల్వే, ఆరోగ్యం, విద్య, విద్యుత్తు రంగాల ప్రైవేటీకరణను ఆపివేయాలని అన్నారు. గృహాలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేయాలని, వ్యవసాయాన్ని కార్పొరేటీకరణ చేయడానికి తీసుకున్న డిజిటల్ వ్యవసాయ మిషన్ జాతీయ సహకార విధానంలో భాగంగా కార్పోరేట్ కంపెనీలతో



జరిగిన వ్యవసాయ పరిశోధనల ఒప్పందాలను రద్దు చేయాలని, భూసేకరణ చట్టం 2013ను అమలు చేయాలని, అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, హక్కు పత్రాలు ఉన్న రైతులందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలని, ఉపాధిహామీ కూలీలకు 200 పనిదినాలను అమలు చేయాలని, రోజుకు రూ.600లు చెల్లించాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం ప్రకటించిన అన్ని గ్యారంటీ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. మైనారిటీలపై జరుగుతున్న దాడులను, హత్యలు అత్యాచారాలను అరికట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మైల యాకన్న, గజ్జి లింగయ్య, పెనక భరత్, ఫైండ్ల యాకయ్య, బీరెల్లి మల్లేషం, రామచంద్ర, మురళి, బోసు, కొమరమల్లు, రాజు, వెంకటయ్య పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కుటిల యత్నాన్ని తిప్పికొట్టాలి

*గూడూరు, నవంబర్ 25, ప్రభాతవార్త*

గిరిజన రైతులకు ప్రజాప్రభుత్వానికి మధ్య అంతరాన్ని పెంచేందుకు బిఆర్ఎస్ చేస్తున్న కుటిల యత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి అన్నారు. గూడూరులో సోమవారం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ తన పదేళ్ల పాలనలో గిరిజనుల నుండి వారి సాగుభూములను లాక్కొని ఆయా కుటుంబాలను రోడ్డున పడేసిన విషయం నిజం కాదా అని ప్రశ్నించారు. దీనిని వ్యతిరేకించిన గిరిజన రైతులను పోలీస్‌స్టేషన్లలో అక్రమంగా నిర్బంధించి కోర్టు స్టే ఇచ్చినా మహిళా రైతులపై దాడి చేసి పోలీస్‌స్టేషన్లలో అర్థరాత్రి వరకు హింసించిన పాశవిక చర్యలను గిరిజనులు ఇంకా మరిచిపోలేదన్నారు. పేద గిరిజనుల సాగు భూములను బలవంతంగా లాక్కొని కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలు, మెడికల్ కళాశాల నిర్మించి వారికి పరిహారం ఎగవేసిన ఘనత బిఆర్ఎస్‌ది కాదా అన్నారు. మహాధర్నా పేరుతో మానుకోటలో కెటిఆర్ మాట్లాడిన మాటలన్నీ అబద్దాలన్నారు. బిజెపి చేసిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలకు బిఆర్ఎస్ మద్దతిచ్చిన విషయాన్ని మరచి పోయి ఒదన్నారు. లగచర్లలో జరిగిన దాడి వెనక దాగి ఉన్న నిజాలు వెలుగు చూసి తమ బండారం బయటపడుతుందనే భయంతోనే కెటిఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వాని బదనాం చేయాలని చేస్తున్న కుటిల యత్నాలను బిఆర్ఎస్ మానుకోవాలన్నారు. ఆయన వెంట కట్ల విష్ణు పాల్గొన్నారు.



## జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

*కొత్తగూడ నవంబర్ 25 ప్రభాతవార్త :*



మహబూబాబాద్ జిల్లా లో డిసెంబర్ 9న జరిగే మహాసభలను విజయవంతం చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య పిలుపు నిచ్చారు.మండల కేంద్రంలో స్పోర్ట్స్ స్కూల్ మీటింగ్ హాల్ నందు ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ కొత్తగూడ మండల కమిటి ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. రమణాల లక్ష్మయ్య, రాష్ట ఉపాధ్యక్షులు వట్టం కన్నయ్య, జిల్లా అధ్యక్షులు మల్లెల రాముల వారిచే పాల్గొని కల పత్రాలు ఆవిష్కరించారు. అనంతరం రమణాల లక్ష్యయ్య మాట్లాడుతూ డిసెంబర్ 10 న మహబూబాబాద్ జిల్లా లో జరగబోయే తుడుం దెబ్బ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలనీ , ఙీగి వర్గీకరణ పై కమిషన్ నియమించాలని, ఏజెన్సీ ప్రాంతంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆదివాసీ గ్రామాలలో ఇందిరమ్మా కమిటీలలో ఉన్న గిరిజనేతరుల సభ్యులను వెంటనే తొలిగించాలని, గిరిజనేతరుల ఎన్నిక రాజ్యాంగ చట్టాలైన పేసా చట్టాన్ని నిర్వర్యం చేయడమే అవుతుందని, కమిటీలలో ఉన్న గిరిజనేతరుల సభ్యులను వెంటనే తొలిగించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమం లో మండల అధ్యక్షులు పూనేం సందీప్, ప్రధాన కార్యదర్శి మల్లెల సారయ్య , ఉపాధ్యక్షులు కోటేం నాగేశ్వర్ రావు, ఈసం వెంకన్న, పెనక సతీష్ పాల్గొన్నారు.

# ప్రజాపాలనపై కళాజాత

*కేసముద్రం, నవంబర్ 25, ప్రభాతవార్త*



మండలంలోని తాళ్లపూసపల్లి, గాంధీనగర్, కల్వల గ్రామాలలో సోమవారం ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమం గురించి కళాజాత నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుడు మేర్గు రవీందర్‌గౌడ్ కళాబృందం ఆధ్వర్యంలో ఈ కళాజాత నిర్వహించారు. ఈ కళాజాతలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి తమ ఆట పాటల ద్వారా వివరించారు. ఈ కళాజాతాలో కళాకారులు సత్యనారాయణ, యుగేంధర్, నరేష్, యకుశవాలి, కీర్తి, రోజా, రాజ్యలక్ష్మి, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

## బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుదాం

*కొత్తగూడెం నవంబర్ 25 ప్రభాతవార్త :*

కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై ఈరోజు మండల కేంద్రంలో సంయుక్త కిసాన్ మోర్చా, జాయింట్ ప్లాట్ఫారం అఫ్ ట్రేడ్ యూనియన్ పిలుపులో భాగంగా అఖిల భారత రైతు కూలి సంఘం, భారత కార్మిక సంఘాల సమైక్య మరియు అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘాల ఆధ్వర్యంలో తహసిల్దార్ గారికి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ, ప్రగతి శీల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బూర్కా బుచ్చిరాములు, యుగంధర్, కంగాల పాపయ్య లు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర పాలకుల కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు రైతులు కార్మికులు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారని,తీవ్రంగా నష్టపోతున్నారని,అన్ని పంటలకు మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు 50 అదనంగా జోడించి అమలు చేయాలని,రుణమాఫీ చేయాలని,పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని,నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,కాంట్రాక్టు విధానాన్ని నిషేధించాలని,ఔట్సోర్సింగ్,కాంట్రాక్ట్ వర్కర్స్ చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థలన్నీ రక్షించుకోవాలని,అటవీ హక్కుల చట్టం 2006ను పటిష్టంగా అమలు చేయాలని,గ్రామీణ ఉపాధి పథకాన్ని 200 రోజులకు అమలు చేయాలని,రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని వారన్నారు..నేడు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరుగు కార్యక్రమాన్ని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఇ శ్రీశైలం,గజ్జి సోమన్న, గుగ్గిళ్ళ వెంకన్న,బండి కుమార్, ఈసం సారయ్య, ఇర్ప ముత్తయ్య, రాజబోయిన రాజు లు పాల్గొన్నారు






## సనాతన శివాలయంలో భక్తుల రద్దీ

*గూడూరు, నవంబర్ 25, ప్రభాతవార్త*



కార్తీకమాసం చివరి సోమవారం గూడూరులోని సనాతన శివాలయంలో భక్తుల సందడి నెలకొంది. పవిత్ర కార్తీకమాసం ఆరంభం నుండి శివాలయంలో ప్రతి నిత్యం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. కార్తీకపౌర్ణమి సందర్భంగా ఈనెల 15న కూడా ఆలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత కూడా ప్రతిరోజు శివపార్వతుల విగ్రహాలకు పూజలు నిర్వహిస్తూ శివలింగానికి రోజుకో రకంగా అభిషేకాలు చేస్తూ భక్తుల పూజలతో, శివనామస్మరణతో హోరెత్తిస్తున్నారు. కాగా ఈ సోమవారం కార్తీకమాసంలో చివరి సోమవారం కావడంతో ఆరోజు వేకువజాము నుండే భక్తులు శివాలయానికి చేరుకొని పూజలు నిర్వహించారు. మంగళకరంగా అలంకరించిన శివపార్వతులను దర్శించుకొని పూజలు జరిపారు. అయ్యప్ప దీక్ష స్వాములు కూడా పెద్దెత్తున శివాలయానికి చేరుకొని పూజలు నిర్వహించారు.

## గూడూరుకు నేడు ఎమ్మెల్యే రాక

*గూడూరు, నవంబర్ 25, ప్రభాతవార్త*

మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ ఈనెల 26న గూడూరులో పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆరోజు మధ్యాహ్నం గూడూరును సందర్శించనున్న ఎమ్మెల్యే అక్కడ గ్రామపంచాయతి నూతన భవనానికి శంకుస్థాపన చేస్తారని, ఆ తర్వాత మండలంలోని లైన్‌తండా గ్రామంలో అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

*గూడూరు, నవంబర్ 25, ప్రభాతవార్త*

పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన ఎండి నసీబి సోమవారం మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు పలువురు పరామర్శించారు. ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అదేవిధంగా చంద్రుగూడెంకు చెందిన ఎండి అంకూస్ ఇటీవల ప్రమాదానికి గురై అనారోగ్యంతో భాధపడుతుండగా రమేష్‌నాయక్ ఆయనను కలిసి పరామర్శించారు. గూడూరులో అనారోగ్యంతో భాధపడుతున్న దానబోయిన రమ, నాంచారి వెంకన్నలను కూడా ఆయన పరామర్శించారు, రమేష్‌నాయక్ వెంట కన్నబోయిన వెంకన్న, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

*కేసముద్రం, నవంబర్ 25, ప్రభాతవార్త*

రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలోని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు కేంద్రాల్లో ఖరీదు చేసి మద్దతు ధర అందిస్తున్నారన్నారు. మిల్లర్లు రైతులను ఎంతమాత్రం ఇబ్బంది పెట్టినా ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసి బండారు వెంకన్న, నాయకులు దస్రునాయక్, మండల నాయకులు పాల్గొన్నారు.



# నేడు ప్రజా విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలి..

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

నేడు భారత రాజ్యాంగ దినోత్సవం, ప్రజాపాలన, ప్రజా విజయోత్సవాలను అన్ని గ్రామ పంచాయతీలు, జిల్లాలోని అన్ని అమృత్ సరోవర్ వేడుకలు ఘనంగా నిర్వహించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నేడు రాఆజ్యంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ దినోత్సవం, ప్రజాపాలన, ప్రజా విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహణపై అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన పూర్తవుతున్న సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామ పంచాయతీల్లో గుర్తించిన ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభించాలని తెలిపారు. భారత రాజ్యాంగం ఆమోదించిన రోజుకు గుర్తుగా ప్రతి సంవత్సరం నవంబర్ 26న దేశ వ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీలో ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు, ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పథకం కింద కనీసం ఒక పనిని ప్రారంభించాలని పేర్కొన్నారు. శాసనసభ్యులు, మంత్రులు, పార్లమెంట్ సభ్యులు మరే ఇతర ప్రముఖ వ్యక్తులచే పనులు ప్రారంభించాలని ఆయన సూచించారు. ఇతరులకు ప్రేరణగా నిలిచిన వ్యక్తుల సహకారాన్ని హైలెట్ చేయడంతో పాటు ఉత్తమ



సేవలు అందించిన గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సన్మానాలు చేయాలని తెలిపారు. అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ పథకంలో అత్యధిక రోజులు పని చేసిన వ్యక్తులను గుర్తించి సత్కరించాలని పేర్కొన్నారు. పరిశుభ్రత, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణలో కీలక పాత్ర పోషించిన పారిశుద్ధ్య కార్మికులకు, గ్రామ పంచాయతీల నర్సరీలు నిర్వహణ, హరితహరం కార్యకలాపాలలో విస్తృతంగా పాల్గొన్న వ్యక్తులను గుర్తించి సన్మానాలు చేయాలని తెలిపారు. రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రభుత్వ అధికారులతో సహ స్థానిక ప్రజల భాగస్వామ్యంతో అన్ని అమృత్ సరోవర్ సైట్‌లలో ప్రత్యేక వేడుకలు నిర్వహించాలని తెలిపారు. నేడు ఉదయం 11గంటలకు రాజ్యాంగ పీఠికను చదవడం, పీఠిక భావజాలాన్ని కమ్యూనిటీ గ్రూపులు మరియు ప్రభుత్వ అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో అన్ని అమృత్ సరోవర్ ప్రదేశాలలో ఘనంగా నిర్వహించాలని తెలిపారు. సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్‌లు అశోక్ కుమార్, విజయలక్ష్మీ, డిపిఓ నారాయణ రావు, ఆర్డీఓ మంగీలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి..

### -ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి..

### -ప్రత్యేకాధికారి వినయ్ కృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనుల పురోగతిపై ప్రత్యేకాధికారి వినయ్ కృష్ణారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నేతృత్వంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, విద్యుత్, మెగా ప్రాజెక్టు అధికారులతో కలిసి పలు కీలక అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ..ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన 60వేల మెట్రిక్ టన్నుల ఇసుక సరఫరాకు ఇరిగేషన్ శాఖ అధికారుల ప్రతిపాదనల మేరకు తక్షణమే అనుమతులు ఇవ్వాలని సూచించారు. ఇసుక రవాణాలో వేబిల్స్, ట్రాన్సిట్ ఫారాలు జారీ చేయాలని తెలిపారు. ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలు త్వరితగతిని పంపించాలని తెలిపారు. భూసేకరణ పూర్తి చేసిన ప్రాంతాల్లో వెంటనే పనులను ప్రారంభించాలని ఇరిగేషన్ ఇంజనీర్లను ఆదేశించారు. వచ్చే నెల 5వ తేదీన డ్రై రన్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. డ్రై రన్ నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాజెక్టు పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదికలను సమర్పించాలని, సమన్వయ లోపం లేకుండా కార్యాచరణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సమావేశంలో ప్రాజెక్టు పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయం, పనుల ప్రాముఖ్యతను ఆయన దిశానిర్దేశం చేశారు. ఈసమావేశం చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో వేగం పెంచడానికి కీలకమని తెలిపారు. సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఇరిగేషన్ ఈఈ యాదగిరి, మైనింగ్ ఏడి జయరాజ్, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, ఆర్డీఓ మంగిలాల్, మెగా ప్రాజెక్టు ఏజీఎం వైవి రావు, పాషా తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు సెంటర్లో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలి

నర్సంపేట, నవంబర్ 25, ప్రభాతవార్త

నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌లోని ధాన్యం కొనుగోలు సెంటర్లో జరుగుతున్న అక్రమాలను అరికట్టి రైతుల నుండి వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని సిపిఐఎంఎల్ వరంగల్ జిల్లా నాయకులు మోడెం మల్లేశం అన్నారు. రైతులు అనేక వేయ ప్రయాసలకు ఓర్చుకొని వరి పంటను పండించి మార్కెట్కు తీసుకువచ్చి నెల రోజులు అవుచున్నను నర్సంపేట వ్యవసాయ మార్కెట్లోని ధాన్యం కొనుగోలు సెంటర్లో అనేక కుంటి సాకులు చెబుతూ రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయనందుకు సోమవారం నర్సంపేట వ్యవసాయ మార్కెట్ గేటు వద్ద రైతులతో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో మోడెం మల్లేశం హాజరై మాట్లాడుతూ వరి రైతులు ఈ సంవత్సరం సీజన్ ప్రారంభం నుండి అనేక ఇబ్బందులను ఎదుర్కొని పంటను పండించి ధన్యాన్ని నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌లోని ప్రభుత్వ కొనుగోలు సెంటర్కు తీసుకువచ్చి నెలరోజులు అవుతున్నను, తిండి నిద్రాహారాలు మాని చలిలో అరుకాలం కష్టపడి ధాన్యం వద్ద రాత్రి వేళల్లో ఉన్నప్పటికీ నేటీ వరకు ఒక్క రైతు వద్ద నుండి కూడా కొనుగోలు సెంటర్ వారు వ్యవసాయ అధికారులు ధాన్యం కొనుగోలు చేయలేదన్నారు. కావున ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎలాంటి ఆంక్షలు లేకుండా కటింగ్స్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అక్కడికి వచ్చిన నర్సంపేట తహసీల్దార్‌ని నిలదీయడం, డిమాండ్ చేశారు. స్పందించిన తాహసీల్దార్ సెంటర్ నిర్వాహకులను వ్యవసాయ శాఖ అధికారులను పిలిచి మాట్లాడి వెంటనే రైతులకు టోకెన్లు ఇప్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు ఎడల్ల ప్రతాపరెడ్డి, వెంకన్న, రమేష్, పూలక్కా, పద్మ, అరుణ, విజయ, రాజన్న, రవి, రాములు, సత్యనారాయణ తదితరలు పాల్గొన్నారు.



## డేటా ఎంట్రీ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

జనగామ టౌన్, నవంబరు 25 ప్రభాతవార్త :

డేటా ఎంట్రీ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మీడియాకేంద్రం, జీ6, జీ5/ఎన్ఐసీ వీడియో



కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన బచ్చన్నపేట, నర్మెట, దేవరుప్పుల మండలాల సమగ్ర ఇంటింటి సర్వే డేటా ఆన్‌లైన్ కంప్యూటరీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సందర్శించి డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. ఈసందర్భంగా సర్వర్ పనితీరు గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించిన అదనపు కంప్యూటర్‌లను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు చేయరాదన్నారు. ప్రతీ కుటుంబం సమగ్ర వివరాలను క్షుణ్ణంగా, సజావుగా నమోదు చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలో కష్టపడేవారికి తగిన గుర్తింపు ఉంటుంది

### - ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

### - మార్కెట్ యార్డు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

పాలకుర్తి, నవంబరు 25 ప్రభాతవార్త :

పార్టీలో కష్టపడే వారికి తగిన గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. పాలకుర్తి మండలకేంద్రంలో చాకలి ఐలమ్మ మా ర్కెట్‌కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ మహోత్సవం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా.రామ చంద్రునాయక్, రాష్ట్ర ట్రైకార్ కార్పోరేషన్ ఛైర్మన్ బెల్లయ్యనాయక్, నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా నూతన మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా నియమితులైన లావుడ్య మంజుల భాస్కర్, వైస్‌ఛైర్మన్ అనుముల మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో కష్టపడే వారికి తగిన గుర్తింపు ఉంటుందని, నూతనంగా నియమితులైన సభ్యులందరికి శుభాకాంక్షలు తెలియచేశారు. కొడకండ్ల మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు. రైతులతో సమన్వయంతో ముందుకు సాగి వారి సమస్యలు పరిష్కరించి రైతుల ఆర్థికాభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. మార్కెట్‌లో రైతులకు మౌళిక సదుపాయాలు కల్పించి దళారుల వ్యవస్థ లేకుండా చేయాలని, రైతును రాజుగా మార్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి అనేక పథకాలు ప్రవేశపట్టారన్నారు. సమావేశంలో మాజీ ఎంపీ రవీందర్‌నాయక్, డా.లక్ష్మీనారాణ నాయక్, నియోజకవర్గ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండలపార్టీ అధ్యక్షులు కమ్మగాని కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, మాజీ మార్కెట్ ఛైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పార్టీ అధ్యక్షుడు కమ్మగాని నాగయ్య, యూత్‌నాయకులు రైతులు పాల్గొన్నారు.



# ఉపేందర్ కుటుంబానికి 50 లక్షల ఏక్సిగ్రేషియా చెల్లించాలని ఉపాధ్యాయుల నిరసన

గంగారం నవంబర్25(ప్రభాతవార్త

ఉపాధ్యాయుడు సంఢ్ర ఉపెందర్ రావు గంగారం మండలంలోని పుల్సంవారిగుంపు మద్రి గూడెం లో విధులు నిర్వహిస్తున్నారు.విధినిర్వహణలో భాగంగా పాఠశాల కు వెళ్తుండగా మార్గమధ్యంలో బావురుగొండ సమీపంలో లారీ ఢీ కొట్టడంతో ఉపాధ్యాయుడు అక్కడికక్కడే అకాలమరణం చెందాడు.దీనికి నిరసనగా అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు మరియు ప్రజా సంఘాల నాయకులు గంగారం మండల కేంద్రము లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అతని కుటుంబానికి ఎక్సిగ్రేషియా యాభై లక్షలు చెల్లించాలి, కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించాలని లారీ డ్రైవర్ ను కఠినం గా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమం లో ఆటరాష్ట్ర గౌరవ అధ్యక్షులు,టీఎఫ్ డిటీఎఫ్ పిఆర్టియూ ఏటిఎఫ్ పిటి ఎఫ్ సంఘాల బాధ్యులు సువర్ణ పాక పాపారావు, కల్తీ కాంతారావు ,ముడిగ



రామచందర్,మంస శ్రీనివాస్, మోకాళ్ళ సమ్మయ్య,చుంచ మహెందర్,చాట్ల నాగేశ్వరరావు,చుంచ లక్ష్మినారాయణ , జెజ్జరి వెంకటేశ్వర్లు,యాప ప్రశాంత్,భూర్క సుజాత, బంగారి లలితాదేవి,భూర్క వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి

గంగారం నవంబర్25(ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని చోటు చేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బయ్యారం మండలం కొత్తపేట గ్రామానికి చెందిన సంఢ్ర ఉపేందర్ (45)గంగారం మండలం మద్రిగూడెం పుల్సంవరి గుంపు పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నాడు సోమవారం విధులకు హాజరు అవుతున్న క్రమంలో బావురుగొండ ములమలుపు వద్ద ఉపేందరను లారీ బలంగా ఢీకొట్టడం తో రెండు కాళ్ళు విరుగగా తలకు బలమైన గాయాలు కావడం తో అక్కడిక్కడే మృతి చెందాడు వెంటనే విశేయం తెలుసుకున్న గంగారం ఎస్ ఐ రవికుమా సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతుని గూడూరు ఏరియా మర్చరికి తరలించారు,మృతుడి భార్య స్వప్న పిర్యాదు మేరకు లారీని సీజ్ చేసి డ్రైవరును అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామని ఎస్ ఐ రసవికుమార్ తెలిపారు

# బిజెపి ఆధ్వర్యంలో బూత్ కమిటీలు

కొత్తగూడ నవంబర్ 25 ప్రభాత వార్త :



కొత్తగూడ గ్రామపంచాయతీ లోని గాంధీనగర్ గ్రామం లో బీజేపీ మండల అధ్యక్షులు యాదగిరి.మురళి ఆధ్వర్యంలో బీజేపీ బూత్ కమిటీ వెయ్యడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కన్వీనర్ బోడ.నవీన్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శులు తోటకూరి. మధు, బోనాల. ప్రవీణ్ చారి, మండల సీనియర్ నాయకుడు గుగులోత్. స్వామి నాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా మహా సభలను జయప్రదం చేయండి

గంగారం నవంబర్25(ప్రభాతవా



గంగారం మండల కేంద్రంలో తుడుందెబ్బ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంల్లో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్కా యాదగిరి పాల్గొని మాట్లాడారు. ఎస్సీ ఎస్టీలకు వర్గీకరణ జరిగితేనే అన్ని ఉపకులాలకు, తెగలకు న్యాయం జరుగుతుందని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ను ప్రభుత్వం అమలు చేయాలని ఆయన అన్నారు. ఎస్టీ ల్లో వర్గీకరణ జరిగితేనే అది ఆదివాసీలకు న్యాయం జరుగుతోందని అన్నారు. వర్గీకరణ కొరకు ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో జిల్లాల వారీగా జిల్లా మహాసభలు జరపడం జరుగుతోందని ఆయన అన్నారు. 06 డిసెంబర్ 2024 న గంగారం మండల కేంద్రంలో మండల మహాసభ , తేదీ 10 డిసెంబర్ 2024 న బయ్యారంలో జిల్లా మహాసభ లు తుడుందెబ్బ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతోంది. ఈ సభలకు ఆదివాసీ ప్రజలు, ఉద్యమకారులు, విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ మండల అధ్యక్ష కార్యదర్శులు సువర్ణపాక వెంకటరత్నం, పెనక వెంకన్న, విద్యార్థి సంఘం నాయకులు ఇర్ప సురేందర్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్

# సీఎంఆర్ చెక్కుల పంపిణీ

కొత్తగూడ నవంబర్ 25 ప్రభాతవార్త :



మంత్రివర్యులు సీతక్క ఆదేశాల మేరకు సీఎంఆర్ చెక్కులను అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మండలం లోని పెగడపల్లి గ్రామానికి చెందిన కత్తుల ఐలయ్య కు 60.000 వేల రూపాయలు.మరియు గుంజేడు గ్రామానికి చెందిన ఈసం సారమ్మ కు రూ.60 వేల రూపాయలు. ఎదుల్లపల్లి గ్రామానికి చెందిన కూస భాగ్యమ్మకు రూ.46.500 రూపాయలు. ఓటాయి గ్రామానికి చెందిన జి లక్ష్మి కి రూ. 30 వేల రూపాయలు. కొత్తగూడ గ్రామానికి చెందిన వజ్జ రమేష్ కు రూ.22 వేల రూపాయల చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య నేతృత్వంలో అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో భానోత్ రూప్ సింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి. సుంకర బోయిన మొగిలి కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య , మాజీ సర్పంచ్ లు ఇర్ప రాజేశ్వర్ మల్లెల రణధీర్, నోముల ప్రశాంత్ యాదవ్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ, అనంతరావు,చంద్ర మొగిలి,కుమార్ తదితులు పాల్గొన్నారు.

# రూబియా ను అభినందించిన ప్రిన్సిపల్ తాళ్ల నీలిమాదేవి

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్



కార్పొరేషన్ వరంగల్ శంభునిపేట లోని టీజీ ఎంఆర్జెసి గర్ల్స్ 2 ఇంటర్ ద్వితీయ సంవత్సరం సీఈసీ చదువుతున్న రూబియా రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్ పోటీలలో అండర్ 19 ఇయర్స్ వెయిట్ లిఫ్టింగ్ 59 కేజీ విభాగంలో పాల్గొని బంగారు పతకాన్ని సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనందుకు గాను టీజీ ఎంఆర్జెసి ప్రిన్సిపల్ తాళ్ల నీలిమాదేవి రూబియా ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె ను పిఈటి జ్యోతి. ఉపాధ్యాయ బృందంతో పాటు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సమస్యలు పరిష్కరించాలి

ఐనవోలు,(ప్రభాతవార్త

ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మం డల కేంద్రంలో సిపిఎం పార్టీ మహా సభ బూర సుధాకర్ అధ్య క్షతన జరి గింది.సమావేశానికి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి లింగయ్య హా జరై మాట్లాడుతూ మండలంలోని అనేక సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని వాటిని వెంటనే పరిష్క రించాలని డిమాండ్ చేశారు.ఐనవో లు దేవస్థానం జాతర జనవరిలో ప్రారంభం కానున్న నేపథ్యంలో జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడా లని అన్నారు.ఆలయ పాలక మం డలిని జాతర ప్రారంభం ముందే ప్రకటిస్తున్నారని అలాకాకుండా ముందే అన్ని రాజకీయ పార్టీలతో పాలక మండలి ఏర్పాటు చేయాలన్నారు.ఒకే పార్టీకి చెందిన వారిని నియమించడం వల్ల ఆలయ అభివృద్ధి విషయంలో ఏం జరుగు తుందో భక్తులకు అర్థం కాని పరి స్థితి ఉందన్నారు.వెంటనే ఎండో మెంట్ అధికారులు స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని అన్ని రాజకీయ పార్టీలతో పాలక మండలిని నియ మించాలని లింగయ్య ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం నూతన కమి టీని ఎన్నుకున్నారు.నూతన కార్య దర్శిగా నాగరాజు,సిపిఎం గ్రామ కార్యదర్శిగా మడిగె నాగరాజును మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు.



# టీజీవో ఉపాధ్యక్షుడు రఘుపతి రెడ్డికి సన్మానం

ఐనవోలు,(ప్రభాతవార్త

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసో సియేషన్ ఉపాధ్యక్షులుగా ఐనవో లు ఎంపీఓ గోపు రఘుపతి రెడ్డి ఎ న్నికైన సందర్భంగా సోమవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ఆయనను ఎంపీడీవో పులి వెంకటేశ్వర్లు తో పాటు సిబ్బంది ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా టీజీవో ఉపాధ్య క్షులు ఎన్నిక రఘుపతి రెడ్డి మాట్లా డుతూ ఉద్యోగుల సమ స్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరి ష్కారం చేయడానికి కృషి చేస్తానని అన్నారు.కార్యక్రమంలో సూపరిడెంట్ రూపేష్, మండల పిఆర్ఏఈ సత్య నారాయణ,ఏపీఓ కుమారస్వామి ,హనుమకొండ జిల్లా పంచాయతీ కార్యద ర్శుల సంఘం అధ్యక్షుడు జనుగానీ అశోక్ గౌడ్,రాష్ట్ర పంచా యతీ కార్యదర్శుల అసోసియేట్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీ,రాష్ట్ర కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం అ ధ్యక్షులు జను గానీ యశ్వంత్ ,పం చాయతీ కార్య దర్శు లు కిషోర్, రాజ్ కుమార్, రఘురాం ,కారోబార్లు,కంప్యూటర్ ఆపరేటర్లు ,గ్రామ పంచాయితీ సి బ్బంది ఉన్నారు



# వరంగల్ డిఇఓ జ్ఞానేశ్వర్

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్

ఈ నెల 26 నుంచి 28 వరకు నర్సంపేట మండలం మహేశ్వరంలోని శివాని పబ్లిక్ స్కూల్ లో మూడు రోజుల పాటు జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ ను నిర్వహించనున్నట్లు వరంగల్ డీఈవో జ్ఞానేశ్వర్ ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. ఇందుకోసం అన్నిఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ, సృజనాత్మకతను పెంపొందించేందుకు సైన్స్ ఫెయిర్ దోహదపడుతుందని. ప్రస్తుత సొసైటీకి అవసరమైన ఎగ్జిబిట్లను సైంటిఫిక్ ఆలోచనతో రూపొందించాలని సూచించారు. సైన్స్ ఎగ్జిబిట్లను ప్రదర్శించబోయే విద్యార్థులు 26న సైన్స్ ఫెయిర్ ప్రాంగణంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. 500 వరకు ఎగ్జిబిట్లు ప్రదర్శించే అవకాశం ఉందని, వరంగల్ జిల్లాలోని 13 మండలాల నుంచి సుమారు 5వేల మంది విద్యార్థులు ప్రదర్శనను వీక్షించేందుకు వస్తారని తెలిపారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వరంగల్ డీఈవో కోరారు.